జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 4 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 5 7 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com



# మంత్రిగా ఎవరికీ ఛాన్స్?

## కొండా సురేఖ బర్తరఫ్‌తో తెరపైకి వచ్చిన మంత్రివర్గ విస్తరణ

## ఆది శ్రీనివాస్ ఆశలపై నీళ్లు?

**హైదరాబాద్:** మంత్రి కొండా సురేఖ బర్తరఫ్‌తో రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణ అంశం తెరపైకి వచ్చింది. సురేఖ స్థానంతోపాటు ఇప్పటికే ఖాళీగా ఉన్న రెండు బెర్తులు కలిపి మొత్తం మూడు స్థానాలపై ఇప్పుడు ఆశావహుల కన్ను పడింది. అసెంబ్లీ సమావేశాలకు ముందుగానే మంత్రివర్గ విస్తరణ ఉంటుందా..? లేక సమావేశాల తరువాత ఉంటుందా అన్న చర్చ జరుగుతోంది. అయితే శనివారం మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి గురువారం రాత్రి లోక్‌భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సమావేశం మంత్రివర్గ విస్తరణ వాదనకు బలం చేకూరుస్తోంది. కాగా సురేఖను తొలగించిన వెంటనే నామినేటెడ్ పదవుల్లో చేపట్టిన మార్పులు కూడా రాజకీయంగా ఆసక్తి రేపుతున్నాయి. దాదాపు మూడేళు కావస్తున్న తరుణంలో మంత్రుల శాఖలో మార్పులు ఉంటాయని గట్టిగా ప్రచారం జరుగుతోంది. రాజగోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, ప్రేమ్‌సాగర్‌రావు, రామచంద్రునాయక్, గడ్డం ప్రసాద్‌కుమార్, మహిళా కోటాలో విజయశాంతి తదితరుల పేర్లు వివిధ దశల్లో ప్రచారంలోకి వచ్చినప్పటికీ... సాకారం కాలేదు. ఇప్పుడు మూడో బెర్తు చేరడంతో పోటీ మరింత పెరగనుంది.

**మున్నూరుకాపు, పద్మశాలి లెక్క?**

సురేఖ పద్మశాలి కాగా, ఆమె భర్త కొండా మురళి మున్నూరు కాపు వర్గానికి చెందిన వారు. సురేఖకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా రెండు వర్గాలకు న్యాయం చేసినట్లుగా ప్రచారం జరిగింది. ఇప్పుడు సురేఖకు ఉద్వాసన పలకడంతో ఆమె స్థానంలో మున్నూరు కాపు, పద్మశాలి సామాజిక వర్గాలకు చెందిన మహిళా నేతలకు పట్టం కట్టారు.

**ఆది శ్రీనివాస్ ఆశలపై నీళ్లు?**

కాంగ్రెస్ తరపున మున్నూరుకాపు సామాజిక వర్గం నుంచి గెలిచిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ (వేములవాడ) ఒక్కరే. రాష్ట్రంలో ప్రధాన సామాజిక వర్గంగా ఉన్న మున్నూరుకాపు నుంచి ఆయన పేరు చాలాకాలంగా వినిపిస్తోంది. అయితే కొండా సురేఖ బర్తరఫ్‌కు ముందే మున్నూరుకాపు వర్గానికి చెందిన గద్వాల విజయలక్ష్మికి కేబినెట్ హోదాలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవి ఇవ్వడం ద్వారా ఆది శ్రీనివాస్‌కు చెక్ పెట్టినట్లయింది. అసమ్మతి గళం వినిపించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేరు కూడా మరోసారి మంత్రివర్గ విస్తరణలో చర్చలోకి వస్తోంది.

# వెయ్యి రోజుల పాలనలో.. రైతులకు కన్నీళ్లే!




కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరుబాట

రైతుల తరపున కోట్లాదేందుకే కేసీఆర్ మమ్మల్ని పంపించారు

మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి

తలారం గేట్ వద్ద భూదాహం.. డ్రోన్ల సర్వేలపై పెద్దోళ్ల ప్రభాకర్ ఆరోపణ

ఆలూరులో రైతులతో ముఖాముఖి సదస్సు

# బీఆర్ఎస్‌కు అధికారం పగటి కలే



గడీల పాలనకు చరమగీతం పాడి వెయ్యి రోజులు

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పాలన:

డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్

బోడుప్పల్ భారీ ర్యాలీ- ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ధ్వజం

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

కాంగ్రెస్ హామీలపై బిఆర్ఎస్ శ్రేణుల పోరుబాట ర్యాలీ

మండల కేంద్రంలో రైతుల సమస్యలు – రైతు సదస్సు

# రైతు సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

**యాచారం, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పై జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల మోసాలపై చేపట్టిన బిఆర్ఎస్ పోరుబాటలో భాగంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్శ్య భాష భాష ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులంతా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మండల కేంద్రంలో 'రైతుల సమస్యలు – రైతు సదస్సు' నిర్వహించారు. పాల్గొన్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఇతరులు మాట్లాడారు. ప్రధానంగా ఫార్మాసిటీ రద్దు చేయిస్తామన్న హామీ ఏమయిందని ప్రశ్నించారు.

# మల్‌రెడ్డి సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి...



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతల సంబురాలు...

1000రోజుల ప్రజాపాలన పూర్తి సందర్భంగా వేడుకలు...

సీఎం, పీసీసీ చీఫ్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం..

# గణేష్ ఉత్సవాలపై సమీక్ష: జిల్లా కలెక్టర్

**శాంతియుతంగా సురక్షితంగా ఉత్సవాలు జరుపుకోవాలని**

**జిల్లాలోని శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి:** గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఘనంగా నిర్వహించాలి, వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుతంగా, సురక్షితంగా ఉత్సవాలు నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయంలో గణేష్ చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ డా. కె. కిరణ్మయితో కలిసి డీసీపీలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై, 24న నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. గణేష్ శోభాయాత్ర మార్గాల్లో గుంతలు, దెబ్బతిన్న రహదారులకు ప్యాచ్‌వర్క్ చేపట్టాలని, నిమజ్జన ప్రదేశాల్లో క్రేన్లు, బారికేడింగ్, వేదికలు, మొబైల్ టాయిలెట్లు, తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్డీఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు సమన్వయంతో ప్రతి ఉత్సవ కేంద్రాన్ని ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లు, కనెక్షన్లు తదితర అంశాలను విద్యుత్ శాఖ నిపుణుల సహకారంతో తనిఖీ చేయాలని సూచించారు. ఉత్సవ మండపాలు, విగ్రహాల ఏర్పాటు ప్రదేశాలను సురక్షితంగా ఎంపిక చేసి, అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలని, మండపాల నిర్మాణం పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉత్సవాల సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల వద్ద పరిశుభ్రత, ఫాగింగ్, పారిశుద్ధ్య చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలని సూచించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల్లో యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు తనిఖీలు చేపట్టాలని, నిమజ్జన మార్గాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన చెట్లు తదితర ప్రమాదకర అంశాలను తొలగించాలని తెలిపారు. చెరువుల వద్ద అవసరమైన సంఖ్యలో క్రేన్లు, బారికేడింగ్, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, వైద్య, ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు, కంట్రోల్ రూమ్, వేగవంతమైన స్పందన వ్యవస్థను ఏర్పాటు చేసి, ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే స్పందించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి గణేష్ ఉత్సవాలను



శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి ప్రమాదాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, నిమజ్జన ప్రదేశాల్లో తగినన్ని క్రేన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్టేట్ ఎగ్జిక్యూటివ్ రవీందర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఛైర్మన్ కె.నిరంజన్, సెక్రెటరీ సాయికిరణ్ చారి, వైస్ ప్రెసిడెంట్ టి.ఆనంద్ గౌడ్, ఆర్డీఓలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, ఆర్‌అండ్‌బీ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్‌రెడ్డి సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి...

**ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతల సంబురాలు...**

**1000రోజుల ప్రజాపాలన పూర్తి సందర్భంగా వేడుకలు...**

**సీఎం, పీసీసీ చీఫ్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం..**





**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1,000 రోజులు పూర్తైన సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు సంబురాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం.... శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కీలక అభివృద్ధి కార్యక్రమాలు, ఊహించనిస్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాల పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవాలు జరుపుకున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకర్గ కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, ఉత్సవాలు జరిపారు. తుర్కయంజాల్ చెరువు కట్ట వద్ద, మున్సిపల్ కార్యాలయం ముందు, అంబేడ్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధారాంరెడ్డి నేతృత్వంలో పార్టీ నేతలు వేడుకలు నిర్వహించారు. ఆదిభట్లలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అటు, మంచాల మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. పదేళ్ల కుటుంబ, నిర్బంధ బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా జీవించలేని గడీల పాలనకు విముక్తి లభించి వెయ్యి రోజులు గడిచిందని కాంగ్రెస్ నేతలు అన్నారు. పోలీసుల నిర్బంధాలు, ఆంక్షలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాకాంక్షల మేరకు ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

మల్‌రెడ్డి సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి...

మల్‌రెడ్డి రంగారెడ్డి సారథ్యంలో ఇబ్రహీంట్నం నియోజకవర్గానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. గత దశాబ్దానికి పైగా కాలంగా ఇక్కడి నుంచి గెలిచిన వారు తమ స్వార్థ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారించారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి లేని విధంగా ఇబ్రహీంపట్నం ప్రాంతానికి నిధులు తెచ్చి అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మల్‌రెడ్డి రంగారెడ్డి మార్చుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, సీనియర్ నేతలు ఈసీ శేఖర్‌గౌడ్, కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ 'ఏ' బ్లాక్ ప్రెసిడెంట్ పాండురంగారెడ్డి, 'బి' బ్లాక్ ప్రెసిడెంట్ భాస్కరాచారి, మహిళా నేతలు కొత్తకుర్మ మంగమ్మ, గుండమోని జయమ్మ ఇబ్రహీంపట్నం, మంచాల మండలాల పార్టీ అధ్యక్షులు లింగం, నరేందర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం టౌన్ పార్టీ అధ్యక్షులు గౌస్‌పాష, డివిజన్ల అధ్యక్షులు శ్రీనివాస్, ఐలయ్య, రజినీకాంత్, యూత్‌కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షులు సికిందర్‌రెడ్డి, అయన్‌పటేల్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాలు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో పీఏసీ ఛైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కు చెందిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఏఎస్ఓ పుల్లయ్య,తాజా మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్,నార్నె శ్రీనివాస రావు, ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డు ల పంపిణీ కార్యక్రమం ను రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టడం జరిగినది అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేద ప్రజల ఆకలి తీర్చే ఆపద్బాంధవుడు అని, అనునిత్యం పేదల కోసం తపించే మహనీయుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, పేదల ఆకలి తీర్చడానికి పెద్ద మనస్సుతో సన్నా బియ్యం ఇవ్వడం జరుగుతుంది అని,ఒకప్పుడు ఉన్నత కుటుంబాలు మాత్రమే తినే వారు అని, పేద వారికి కూడా అందని ద్రాక్ష లాగా ఉన్న సన్న బియ్యం ను పేదవాడి కంచంలో ముద్దగా అందించిన గొప్ప దార్శనికుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రి ఉత్తమ్ రెడ్డి కు శేరిలింగంపల్లి నియోజకవర్గం పేద ప్రజల తరుపున నా తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి లో 61,482 రేషన్ కార్డు ల ను పంపిణీ చేయడం జరిగినది అని, రేషన్ కార్డు ల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందచేస్తామని, ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలు అందేలా చూడటమే నా కర్తవ్యం అని , అభివృధి,సంక్షేమం నా ధ్యేయం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ప్రజాపంపిణీ వ్యవస్థను సాంకేతికంగా బలపరుస్తూ,ప్రజలకు మరింత పారదర్శకంగా రేషన్ అందించాలనే ఉద్దేశ్యంతో స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టడం జరిగినది అని,ఈ కార్డు లో క్యూ ఆర్ కోడ్ తో ఉండటం జరుగుతుంది అని, మొత్తం కుటుంబ వివరాలు పొందుపర్చడం జరిగినది అని, ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా,పారదర్శకంగా,పటిష్టంగా స్మార్ట్ కార్డు ను రూపొందించడం జరిగినది అని,సులభతరంగా తీసుకువెళ్ళడానికి ఉపయోగపడుతుంది అని, పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.సన్న బియ్యం అందించాలనే సంకల్పం తో రైతులకు సన్న రకం బియ్యం ఎక్కువ మోతాదులో పండించేందుకు గాను నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుంది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి తో తీసుకున్న గొప్ప నిర్ణయం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా ప్రజావసరాల దృష్ట్యా రేషన్ షాప్ లను మరిన్ని పెంచాలని,ప్రజలకు మరింత సౌకర్యంగా అందుబాటులో ఉండే విధంగా రేషన్ షాప్ లను ఏర్పాటు చేయాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు, కార్యకర్తలు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ ఆరెకటిక సంఘం అధ్యక్ష ఎన్నికల షెడ్యూల్ విడుదల



**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఆరెకటిక ట్రస్ట్, తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక ఎన్నికల కమిటీ సంయుక్తంగా రాష్ట్ర ఆరెకటిక సంఘం అధ్యక్ష ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించినట్లు తెలంగాణ ఆరెకటిక ట్రస్ట్ ఉపాధ్యక్షుడు దబ్బికర్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యదర్శి వి.మురళీధర్, కోశాధికారి యు.యశ్వంత్ రావు, ఎన్నికల కమిటీ అధ్యక్షుడు జమాల్‌పూర్ బాలరాజ్, కార్యదర్శి నిజాంకర్ చంద్రశేఖర్ లతోకలసి ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2న హైదరాబాద్‌లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 7 నుంచి నామినేషన్లు స్వీకరించనుండగా, సెప్టెంబర్ 12 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు, సెప్టెంబర్ 17న తుది అభ్యర్థుల జాబితా, ఎన్నికల గుర్తుల కేటాయింపునకు గడువు విధించినట్లు చెప్పారు. అధ్యక్షుడి పదవీకాలం నాలుగేళ్లు కాగా, అభ్యర్థి అధికారిక ఓటర్ల జాబితాలో నమోదై ఉండటంతో పాటు ఇద్దరు నమోదిత ఓటర్లు ప్రతిపాదించి, బలపరచాలని తెలిపారు. అదేవిధంగా నామినేషన్ రుసుము రూ.11 వేలుగా కమిటీ ప్రకటించిందని తెలిపారు.

# వర్షాకాలం చిరుతిళ్లతో దంత సమస్యలు

ప్రముఖ దంత వైద్య నిపుణురాలు డాక్టర్ సోనియా దత్తా



**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :** వర్షాకాలపు రుచులను మితంగా ఆస్వాదిస్తూ నోటి పరిశుభ్రతను నిరంతరం పాటించాలని ప్రముఖ దంత వైద్య నిపుణురాలు డాక్టర్ సోనియా దత్తా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాకాలంలో తరచూ చిరుతిళ్లు, చక్కెర-పిండి పదార్థాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల దంతాలపై పాచి పేరుకుపోవడం, క్యావిటీలు వచ్చే ప్రమాదం పెరుగుతుందని హెచ్చరించారు. చిరుతిళ్లు తిన్న తర్వాత నీటితో నోరు పుక్కిలించడం, తగినంత నీరు తాగడం, రోజుకు రెండుసార్లు పళ్లు తోమడం ద్వారా నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. రోజువారీ దంత సంరక్షణలో లవంగం, శొంఠి వంటి ఆయుర్వేద మూలికలతో కూడిన, ఐడిఎ గుర్తింపు పొందిన డాబర్ రెడ్ టూత్‌పేస్ట్ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

# ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆటో యూనియన్ రాష్ట్ర (బిఎమ్ఎస్) అధ్యక్షుడు చింతల నందకిషోర్

ఆటో ప్రైవేట్ డ్రైవర్ సమస్యలు పరిష్కరించాలని బిఎంఎస్ ఆధ్వర్యంలో శంషాబాద్ లో ఆందోళన

పాల్గొన్న ఆటో (బిఎమ్ఎస్) యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చింతల నందకిషోర్






**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)** ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో యూనియన్ రాష్ట్ర (బిఎమ్ఎస్) అధ్యక్షుడు చింతల నందకిషోర్ డిమాండ్ చేశారు. జాగో డ్రైవర్స్ పేరుతో ఆటో ప్రైవేట్ రవాణా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ఆందోళనలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చింతల నందకిషోర్ కుమార్ పాల్గొని మాట్లాడారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జెఎస్కి ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని అన్నారు. ఆటో మరియు ప్రైవేట్ రవాణా కార్మికుల సంక్షేమంలో త్వరగా ఏర్పాటు చేయాలని, కార్మిక శాఖ మంత్రి, రవాణా శాఖ మంత్రులు జెఎసితో చర్చలు జరపాలని అన్నారు. ఓలా, ఉబర్, రాపిడ్ ప్రైవేట్ ప్లేట్ బైకుల నిషేధించాలని డిమాండ్ చేశారు. ఆటో మీటర్ చార్జీల పెంపు మహాలక్ష్మి పథకం కింద 12 వేల రూపాయలు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. లేనిపక్షంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి సైదుద్దీన్, ఆఫీస్, ఎండి సలీం, కుమ్మరి రవి, నరసింహ గౌడ్, కుమ్మరి రాజు, ఫిరోజ్ గౌస్, రంజిత్, రాజు గౌడ్, కృష్ణ ,నరసింహ, శ్రీశైలం, దర్శన్, లింగం, రమేష్ , ధరం సింగ్, గోపాల్, ఫయాజ్, బాలరాజ్, నరేష్, దేవేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల పాలనలో.. రైతులకు కన్నీళ్లే!

**కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరుబాట**
**రైతుల తరపున కొట్లాడేందుకే కేసీఆర్ మమ్మల్ని పంపించారు**
**మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి**
**తలారం గేట్ వద్ద భూదాహం.. డ్రోన్ల సర్వేలపై పెద్దోళ్ల ప్రభాకర్ ఆరోపణ**
**ఆలూరులో రైతులతో ముఖాముఖి సదస్సు**






**చేవెళ్ల సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు వెయ్యి రోజులు పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ చేపట్టిన వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు గురువారం చేవెళ్ల మండలం ఆలూరులో రైతులతో ముఖాముఖి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

**రైతుల తరపున పోరాడేందుకే..**

డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 33 నెలలు గడిచినా అన్నదాతలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆలూరులో సదస్సు నిర్వహించడం వెనుక రాజకీయ ప్రయోజనాలు, వ్యక్తిగత స్వార్థం లేదన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై గళమెత్తి పోరాడేందుకే కేసీఆర్ తమను రైతుల వద్దకు పంపించారని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, సంపూర్ణ రుణమాఫీ, విద్యుత్ కోతలు, యూరియా కొరత, విత్తనాల సబ్సిడీ వంటి సమస్యలపై బీఆర్ఎస్ రైతుల తరపున నిరంతరం పోరాడుతుందని భరోసా ఇచ్చారు.

**హామీలను గాలికొదిలారు**

చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు దేశమోళ్ల ఆంజనేయులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ విస్మరించిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో పండుగలా సాగిన వ్యవసాయం.. నేడు సంక్షోభంలోకి వెళ్లిందని విమర్శించారు. సాగునీరు, నిరంతర విద్యుత్ లేక పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతుల సమస్యలను విస్మరించిన ప్రభుత్వానికి అన్నదాతలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

**భూముల జోలికొస్తే అడ్డుకుంటాం**

బీఆర్ఎస్ చేవెళ్ల మండల, మున్సిపల్ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం చేసే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో వ్యవసాయం పండుగ కాకుండా దండుగగా మారిందని విమర్శించారు. యూరియా, ఎరువుల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యాప్‌ల పేరుతో కొత్త నిబంధనలు తీసుకొచ్చి ఒక్క బస్తా యూరియా కోసం కూడా అన్నదాతలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అప్రకటిత విద్యుత్ కోతలు, రైతుబీమా అమలులో నిర్లక్ష్యంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. తలారం గేట్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు ఫామ్‌హౌస్ నిర్మించుకోవడంతోపాటు.. ఆలూరు పరిసరాల్లోని ప్రభుత్వ, అసైన్డ్ భూములపై కన్నేశారని ప్రభాకర్ ఆరోపించారు. రాత్రింబవళ్లు డ్రోన్లతో సర్వేలు నిర్వహిస్తూ విలువైన భూములను కాజేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. రైతుల భూములను అధికారం బలంతో లాక్కోవాలని చూస్తే బీఆర్ఎస్ అడ్డుకుంటుందని హెచ్చరించారు. రైతుల భూములను కాపాడేందుకు ఎంతవరకైనా పోరాడుతామని, ఒక్క గుంట భూమిని కూడా అధికార బలంతో లాక్కోనివ్వబోమని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో అక్రమాలను అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, ఆలూరు మాజీ సర్పంచ్ నరసింహులు, మాజీ ఉప సర్పంచ్ కసిరే వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షుడు పృథ్వీ, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, మండల నాయకులు తలారి యాదయ్య, బ్యాగరి నరసింహులు, చాకలి కృష్ణ, బ్యాగరి సుదర్శన్, ఊరడి రాంప్రసాద్, మహమ్మద్ జాహిద్, జంగారెడ్డి, నరహరి రెడ్డి, వెంకటేష్, సర్పంచ్ మల్లారెడ్డి, దండు సత్యం, నరేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, రాకేష్ రెడ్డి, బాలు, చాకలి గూడెం పాండు, రఘు, డీఎం చందు, సిహెచ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**విద్యార్థుల తరపున వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తే అరెస్టులా?**
**బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు,ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో శాంతియుతంగా సచివాలయానికి పాదయాత్రగా వెళ్లి వినతిపత్రం సమర్పించేందుకు ప్రయత్నించిన బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారి తరపున ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులను పోలీసు బలంతో అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మల్క కొమరయ్య మండిపడ్డారు. 8 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేయడం తప్పా? విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం నేరమా? ప్రజాస్వామ్య పద్ధతిలో వినతిపత్రం సమర్పించేందుకు వెళ్తున్న నాయకులను అడ్డుకుని అరెస్ట్ చేయడం ఏ రకమైన ప్రజాస్వామ్యం?" అని ఆయన ప్రశ్నించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆయన అన్నారు.దాదాపు రూ.15 వేల కోట్ల మేర బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ పరిస్థితి కారణంగా అనేకమంది విద్యార్థులు తమ విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించి, పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని విడతల వారీగా కాకుండా సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలని ఆయన




డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలపై తెలంగాణ బీజేపీ నిరంతరం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడుతుందని మల్క కొమరయ్య తెలిపారు. ప్రతి విద్యార్థికి న్యాయం జరిగే వరకు, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా విడుదలయ్యే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచంద్రరావు, ఎంపీ డీకే అరుణ, బీజేపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు,పార్టీ నేతలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు అధికారం పగటి కలే

**గడీల పాలనకు చరమగీతం పాడి వెయ్యి రోజులు**
**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పాలన: డీసీసీ అధ్యక్షుడు వజ్రెష్ యాదవ్**
**బోడుప్పల్ భారీ ర్యాలీ- ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం**




మేడిపల్లి (ప్రజా జ్యోతి): రాష్ట్రంలో గడీల పాలనకు చరమగీతం పాడి ప్రజా పాలన ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయ్యాయని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఈ వెయ్యి రోజుల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. గురువారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఉప్పల్ బస్ డిపో వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ, గత పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ పేదలకు ఎక్కడ ఇళ్లు ఇచ్చారో ప్రజలకు తెలుసని విమర్శించారు. పాలనను పక్కనపెట్టి ఫామ్‌హౌస్‌కే పరిమితమైన చరిత్ర బీఆర్ఎస్ నాయకత్వానిదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాలకు సమానంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు, వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించడమే కాకుండా, సన్నబియ్యం పంపిణీ ద్వారా పేదల ఆకలి తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కులగణన చేపట్టిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి గ్రామంలో అర్హులైన పేదలకు ఇళ్లు అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. అధికారం దూరం కావడంతో బీఆర్ఎస్ నాయకులు నిరాశ, అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక బీఆర్ఎస్‌కు అధికారం అనేది పగటి కలగానే మిగిలిపోతుందని అన్నారు.మల్లారెడ్డిపై అజయ్ యాదవ్ విమర్శలు లి మల్లారెడ్డి 'ఐటమ్ సాంగ్ డ్యాన్సర్'లా వ్యవహరిస్తున్నారు: మాజీ మేయర్ అజయ్ యాదవ్

మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, గత పన్నెండు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ప్రజాప్రతినిధిగా ఉన్న మల్లారెడ్డి బోడుప్పల్‌లోని భూ సమస్యలకు ఎందుకు పరిష్కారం చూపలేకపోయారని ప్రశ్నించారు.గత ఎన్నికల ముందు వక్ఫ్ భూముల సమస్యకు పరిష్కారం చూపుతానంటూ బాండ్ పేపర్ రాసిచ్చి ఎన్నికల్లో లబ్ధి పొందిన విషయాన్ని మల్లారెడ్డి మరిచిపోయారా అని మండిపడ్డారు. ఇంతకాలం ప్రజా జీవితంలో ఉండి ప్రజలకు అవసరమైన ఒక్క మేలు అయినా చేశారా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా, సొంత ఆస్తులు కూడబెట్టుకోవడంపైనే శ్రద్ధ చూపారని ఆరోపించారు. కార్యక్రమాల్లో సినిమాల్లోని 'ఐటమ్ సాంగ్ డ్యాన్సర్' మాదిరిగా డ్యాన్సులు చేయడం, ఈలలు వేయడం తప్ప ప్రజా సమస్యలపై ఎప్పుడైనా చిత్తశుద్ధితో స్పందించారా అని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బోడుప్పల్ సర్కిల్ అభివృద్ధి కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని అజయ్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పోగుల నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్, చెంగిచెర్ల, మేడిపల్లి,పీర్జాదిగూడ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు బొమ్మకు కళ్యాణ్ కుమార్, పోగుల దిలీప్ రెడ్డి, తుంగతుర్తి రవి,బండి శ్రీరాములు గౌడ్ మాజీ కార్పొరేటర్లు కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కొత్త చందర్ గౌడ్,రాసాల వెంకటేష్ యాదవ్, బింగి జంగయ్య యాదవ్, సుమన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కొత్త సుశాంత్ గౌడ్, ఫకీర్ హరినాథ్ రెడ్డి, ఎండీ అఫ్జల్, ఆసర్ల బీరప్ప, మహిళా అధ్యక్షురాలు గజ్జి సమత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిడి తాండ అభివృద్ధే నా లక్ష్యం

**సొంత నిధులతో ఆరో వార్డులో విద్యుత్ స్తంభాలు,స్ట్రీట్ లైట్లు ఏర్పాటు**
**సర్పంచ్ గబ్రు చౌహాన్ సహకారంతో అభివృద్ధిలో దూసుకుపోతున్న సిడి తాండ**
**సర్పంచుకు శుభాకాంక్షలు తెలిపిన వార్డ్ సభ్యుడు నాగేష్ నాయక్**





**కొత్తూరు సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)** నందిగామ మండలంలోని సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని దాన్ సింగ్ తాండలో సర్పంచ్ గబ్రు చౌహాన్ సహకారంతో సొంత నిధులతో ఆరో వార్డులో నాగేష్ నాయక్ విద్యుత్ స్తంభాలు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డుపై వెళ్లే వాహనదారులు, తండావాసులు రాత్రి వేళలో స్ట్రీట్ లైట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి సర్పంచ్ సహకారంతో నూతన స్తంభాలు విద్యుత్ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసినట్లు వార్డ్ సభ్యుడు నాగేష్ నాయక్ మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల సమన్వయ సమావేశం

**సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన**






**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** గణేష్ ఉత్సవాలు -- 2026 సైబరాబాద్ పరిధిలో గణేష్ ఉత్సవాలు--2026 నిర్వహణకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక, ముందస్తు ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు.సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ డా. జి. సృజన సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వివిధ శాఖలు, ప్రభుత్వ విభాగాలు,ఏజెన్సీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సైబరాబాద్ పరిధిలో మొత్తం 54 గణేష్ నిమజ్జన ప్రాంతాలు ఉన్న నేపథ్యంలో, ప్రతి నిమజ్జన కేంద్రంలో అన్ని రకాల ఏర్పాట్లను సమగ్రంగా చేపట్టడంతో పాటు,ఆయా శాఖలు,ఏజెన్సీలు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించడంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ట్రాఫిక్ నిర్వహణ, క్రేన్ల ఏర్పాటు,పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ దీపాల ఏర్పాటు,బారికేడింగ్, రోడ్లపై గుంతల పూడ్చివేత, భద్రత,అత్యవసర పరిస్థితుల నిర్వహణ,కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు, సంబంధిత శాఖలతో సమన్వయం వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది.వివిధ శాఖల ఉన్నతాధికారులు,జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు,ఇంజినీర్లు, ట్రాఫిక్ పోలీసు అధికారులు,ఇతర సంబంధిత అధికారులు మరియు సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.గణేష్ ఉత్సవాలు--2026ను సైబరాబాద్ పరిధిలో సురక్షితంగా, సజావుగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం,ఏర్పాట్లను నిర్ణీత సమయంలో పూర్తి చేయడం, సమర్థవంతమైన ట్రాఫిక్,జనసందోహ నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో స్పష్టం చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన కాంగ్రెస్ నేతలు



**తలకొండపల్లి,సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బైరపాక లాలయ్య బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ దహన సంస్కారాల నిమిత్తం గురువారం కాసు శ్రీనివాస్ రెడ్డి రూ.4వేలు,అలాగే మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి రూ.4వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పబ్బతి వెంకటయ్య, ఆంజనేయులు,మార్ల శ్రీనివాసులు,మాజీ వార్డు మెంబర్లు సోప్పరి శ్రీనివాసులు,గొర్రె ఆంజనేయులు, సోషల్ మీడియా ఇంచార్జ్ సోప్పరి శేఖర్,కార్యకర్తలు సాకలి సత్తయ్య,ఢిల్లీ ఆంజనేయులు, సోప్పరి చిన్న జంగయ్య,గొర్రె కృష్ణయ్య,పబ్బతి స్వామి,బైరపాక భీమయ్య,మేకల శ్రీను,కావలి తిరుపతయ్య,ఢిల్లీ కాజా,మహేష్, బైరపాక ఆంజనేయులు, అనిల్, శ్రీకాంత్,యూత్ నాయకుడు వడ్ల చింటూ,మస్కూరి జంగిలి తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై శంకర్ పల్లి మండల ఎం.పి.డి.ఓ /ఎమ్మార్వో కార్యాలయం ఎదుట .ఆర్.ఎస్ పార్టీ నిరసనలు....

**22 "ఎ" నిషేధిత భూముల కోసం, రైతు బీమా, విద్యుత్,యూరియా, కొరకై ధర్నా చేపట్టిన బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు....**



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 03.( ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మండల కేంద్రంలోనీ తహసీల్దార్ మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎదుట గురువారం రెండవ రోజు మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు గండిచర్ల గోవర్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు (సొసైటీ చైర్మన్)బద్దం శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర్ పల్లి మండల వివిధ గ్రామాల రైతులు,బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున.చేరుకొని కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల విఫల పాలనపై నిరసనలు వ్యక్తం చేస్తూ ధర్నా చేపట్టారు.బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గండిచర్ల గోవర్దన్ రెడ్డి మాట్లాడుతూగత కేసీఆర్ ప్రభుత్వ హయంలో రైతునీ రాజుగా చూడాలనే సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రైతు బీమా, రైతూ భరోసా, నిరంతర విద్యుత్, రైతు బంధు, ఇలా అనేక సంక్షేమా పథకాలు చేపట్టడం జరిగిందన్నారు.ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రైతుల సంక్షేమం పట్ల తీవ్రంగా విఫలం అయిందని తీవ్రంగా విమర్శించారు.

మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు (సొసైటీ చైర్మన్) బద్దం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, రైతుల సమస్యలపై నిరంతరంగా "రైతు దీక్షలు" నిరసన ర్యాలీలు చేపడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, వ్యవసాయ వాగ్దానాల అమలులో వైఫల్యాన్ని ఎండగడుతూ ఇటీవల సెప్టెంబర్ 2026 లో బి ఆర్ ఎస్ పార్టీ ఒక "చార్జ్‌షీట్" విడుదల చేసి రాష్ట్రవ్యాప్త పోరాటాలకు పిలుపు ఇచ్చిందని తెలిపారు. ఈ రైతు దీక్షలకు సంబంధించిన తాజా పరిణామాలు అంశాలు రైతు భరోసా, రుణమాఫీ: కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ. 2 లక్షల రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సాగు పెట్టుబడి సహాయం (రైతు భరోసా) నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు.మాజీ ఎంపీపీ ధర్మాన గారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్వింటాల్ ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.సాగునీరు, పంట నష్టపరిహారం: సాగునీటి కొరత వల్ల ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ. 25,000 చొప్పున పరిహారం చెల్లించారన్నారు కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి. మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రేడ్డి ,మాజీ ఎంపీపీ లు గోవర్ధన్ రెడ్డి. మాల చిన్న నర్సింలు, బిఆర్ఎస్ సినియర్ నాయకులు వాసుదేవ్ కన్నా , మాజి మార్కెట్ కమిటి చేర్మేన్ మాణిక్ రేడ్డి, మన్నే లింగం ముదిరాజ్, సర్పంచ్ లు రాఘవేందర్ రేడ్డి , మధోల మల్లికార్జున్,ఇంద్రాసేనా రేడ్డి, ఎరుకల శేకర్ , కౌన్సిలర్ లు విజయ్ కుమార్ , మహేందర్ రేడ్డి , ప్రశాంత్ , మాజి కౌన్సిలర్ లు శ్రీనాథ్ గౌడ్ , మాజి సర్పంచ్ లు శ్రీధర్ , నర్సింహ రేడ్డి, శ్రీనివాస్ రేడ్డి , బద్దం సురేందర్ రేడ్డి రాజ్ కుమార్, పార్టి సినియర్ నాయకులు, యుత్ నాయకులు , మైనారిటీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజల పట్టా భూములను 22-ఏలో చేర్చి హక్కులు హరిస్తారా

## మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** ప్రజలు కష్టార్జితంతో కొనుగోలు చేసిన పట్టా భూములు, ప్రైవేట్ ప్లాట్లను 22-ఏ రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో చేర్చి వారి ఆస్తి హక్కులను హరిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా పీర్జాదిగూడలోని మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భూములను 22-ఏ జాబితాలో చేర్చి వారి హక్కులను హరించే అధికారం ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన డబ్బుతో భూములు కొనుగోలు చేసిన రైతులు, మధ్యతరగతి కుటుంబాలు ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు, భూ లావాదేవీలు, బ్యాంకు రుణాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ యజమానుల అభ్యంతరాలు, వారి వద్ద ఉన్న పత్రాలను పరిశీలించకుండా అర్హతలేని భూములను 22-ఏ జాబితాలో చేర్చడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజల భూములను కాపాడాల్సిన ప్రభుత్వమే వాటిని వివాదాస్పదంగా మారుస్తోందని మండిపడ్డారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని జక్క వెంకట్ రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు ప్రజల ఆస్తుల విషయంలోనూ అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. 22-ఏ జాబితా పేరుతో భూ యజమానులను కార్యాలయాల చుట్టూ తిప్పడం, వారి ఆస్తి హక్కులను నిలిపివేయడం తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. అర్హతలేని భూములను వెంటనే 22-ఏ జాబితా నుంచి తొలగించి, భూ యజమానులకు స్పష్టమైన హక్కులు కల్పించాలని కోరారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల భూములు, ఆస్తుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి, రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కొడే పోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, సీనియర్ నాయకులు ఆకుల మధుకర్, యూబీఏ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, రమేష్,



సతీష్ రెడ్డి, మురళి, రాజేష్ రెడ్డి, నరసింహ రెడ్డి, కోటగిరి శ్రీకాంత్, జగన్ రెడ్డి, శశిధర్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, అశోక్, సతీష్, కిరణ్ నాయక్, పాశం నరేందర్ రెడ్డి, అక్షిత్, వెంకట్, అమర్ పటేల్‌తో పాటు డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలి

**ఆకారపు అరుణ్ పటేల్**

**వెంకట్ రెడ్డి నగర్, రామంతపూర్, హబ్సిగూడ**

**ఉప్పల్,సెప్టెంబర్3,ప్రజాజ్యోతి:** సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో మందముళ్ళ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసన ప్రదర్శనలు, బైక్ ర్యాలీ లో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్ టీం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శాసనసభకు రాకుండా, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా ఎప్పుడూ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారన్నారు. అయినప్పటికీ కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదాలో జీతభత్యాల కోసం రూ.1.24 కోట్లు,భద్రత,బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు,ఇతర వసతుల కోసం మరో రూ.21 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు అవుతుందన్నారు.కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు రాష్ట్ర వ్యాప్తం గా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ వ్యాప్తంగా అన్ని కాలనీల్లో బైక్ ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఇదే డిమాండ్ తో ఈనెల 6న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరసన సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.అధ్యక్ష వహించిన నామ్ రాజ్ రెడ్డి వెంకట్ డివిజన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ భాష బాలయ్య మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యూత్ కాంగ్రెస్ కిషోర్ అరుణ్ సాయి గొలుసుల స్వామి సతీష్ నరేష్ కే స్వామి రఘు భాను జాంగిర్ షబ్బీర్ భాస్కర్ కృష్ణ నవీన్ అలీ శివ సాయి రాజేష్ ప్రకాష్ ప్రభాకర్



నాగేష్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మేడిపల్లి లో ఘనంగా కాంగ్రెస్ విజయోత్సవ బైక్ ర్యాలీ

ఉప్పల్ డిపో వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

1000 రోజుల కాంగ్రెస్ పరిపాలన అభివృద్ధికి, పేదల సంక్షేమానికి సాక్ష్యం

అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదు

బిఆర్ఎస్ నిరసన ధర్నాలపై వజ్రేష్ యాదవ్ ఫైర్




**ఉప్పల్,సెప్టెంబర్3,ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పరిపాలన విజయ వంతం గా కొనసాగుతున్న సందర్భంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లిలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. సాయి ప్రియ కాలనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఉప్పల్ డిపో వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. అనంతరం ఉప్పల్ డిపో వద్ద బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 50 అడుగుల భారీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో కెసిఆర్ చేసిన అప్పుల ఊబి నుండి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ,నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ కార్డుల పంపిణీ, కొత్త పెన్షన్లు వంటి అనేక సంక్షేమ ఫలాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు న్నారని అన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలకు రికార్డింగ్ డాన్స్ వేసి చూపించడం తప్ప ప్రజలకు మల్లారెడ్డి చేసింది ఏమీ లేదని, చిత్తశుద్ధి ఉంటే మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బహిరంగ చర్చకు సిద్ధమని ఉద్దేశం యాదవ్ సవాల్ విసిరారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన కేసీఆర్ ప్రభుత్వం, బి ఆర్ ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని, పదేళ్ల తమ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, దోచుకోవడం దాచుకోవడం తప్ప బిఆర్ఎస్ నేతలు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని తుంగతుర్తి మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అజయ్ యాదవ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి జలెందర్ రెడ్డి,బోడుప్పల్ సర్కిల్ డివిజన్ అధ్యక్షులు బండి శ్రీరాములు, బొమ్మక్ కళ్యాణ్,పోగుల దిలీప్ రెడ్డి వంగేటి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు,డివిజన్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నితీష్‌రెడ్డి మృతి బిజేపీకి తీరని లోటు

## మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



**చేవెళ్ల సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు గూడుపల్లి నితీష్‌రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం చేవెళ్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, పార్టీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలం, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. మల్గారి వైభవ్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు. నితీష్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె.ఎస్. రత్నం మాట్లాడుతూ.. నితీష్‌రెడ్డి మృతి ఎంతో బాధాకరమని అన్నారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. నితీష్‌రెడ్డిని కోల్పోవడం బీజేపీకి తీరని లోటని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, నితీష్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పిసరి శ్రీకాంత్ రెడ్డి, చేగురి ప్రవీణ్ రెడ్డి, బండారి శేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ధనుష్ రెడ్డి, కరుణాకర్ గౌడ్, సందీప్ గౌడ్, జయసింహారెడ్డి, మిత్రులు బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ హెర్బరియం సందర్శన



**ఉప్పల్,సెప్టెంబర్3,ప్రజాజ్యోతి** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీ వృక్ష, జంతు శాస్త్ర విభాగాలను సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రధానచార్యులు డా. కె.విజయ కుమార్ ప్రారంభించారు ఈకార్యక్రమానికి వృక్ష శాస్త్ర విభాగధిపతి డా.ఆర్.చంద్ర సాగర్,జంతు శాస్త్ర విభాగము నుండి డా.చంద్ర అంజయ్య సమన్వయము చేసారు.విశ్వ విద్యా లయం లో వృక్షం శాస్త్ర విభాగం నందు హెర్బరియం విభాగాన్ని సందర్శించారు. వృక్షశాస్త్ర విభాగం నుండి ప్రొఫెసర్ విజయ భాస్కర్ పరమేశ్వర్ హెర్బరియం టెక్నిక్స్ విద్యార్థులకు తెలియ జేశారు.అదే విధం గా జంతు శాస్త్ర విభాగం నుండి సహా ఆచార్యులు డా. జై.వెంకటేశ్వర రావు డా.అప్కా నాగేశ్వర రావు విద్యార్థులకు తమ అమూల్యమైన సలహాలను తెలియ జేశారు.విద్యార్థులు జంతు శాస్త్ర, వృక్షం శాస్త్ర విభాగల సెమినార్ లను యూనివర్సిటీ డా.బి.ఆర్. అంబేద్కర్ గ్రంధాలయాన్ని సందర్శించారు దీనికి బి.ఎస్సి లైఫ్ సైన్సెస్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసారు.

# ఆగస్టులో అత్యధికంగా 12,581 ట్రాక్టర్ల విక్రయాలు



హైదరాబాద్: భారతదేశం నుంచి నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ అయిన సోనాలికా ట్రాక్టర్స్, ఆర్థిక సంవత్సరం 2026-27లో తన అద్భుత ప్రస్థానాన్ని కొనసాగిస్తూ, ఆగస్టు 2026లో అత్యధికంగా 12,581 ట్రాక్టర్ల మొత్తం విక్రయాలను నమోదు చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాక్టర్ మార్కెట్ అయిన భారతదేశంలో ప్రముఖ కంపెనీలలో తన బలమైన స్థానాన్ని ఈ విజయం మరింత బలపరుస్తోంది. పరిశ్రమ వృద్ధితో పోలిస్తే అంచనాల ప్రకారం 1.9 రెట్లు అధిక వృద్ధిని కంపెనీ నమోదు చేసింది. ఈ ఫలితాలపై ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రమణ్ మిట్టల్ మాట్లాడుతూ, "ఆగస్టు 2026లో పరిశ్రమ వృద్ధిని 1.9 రెట్లు అధిగమిస్తూ మా అత్యుత్తమ ఆగస్టు మొత్తం విక్రయాలైన 12,581 ట్రాక్టర్లను నమోదు చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. అదే సమయంలో, 18,067 ట్రాక్టర్ల అత్యధిక నెలవారీ ఉత్పత్తిని కూడా సాధించడం ద్వారా మా విలువల గొలుసు అంతటా నిర్మించుకున్న సమన్వయ బలాన్ని మరోసారి నిరూపించుకున్నాం అన్నారు.

# జన్మాష్టమి సందర్భంగా సెప్టెంబర్ 4న మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాంసం దుకాణాల మూసివేత

**ఉప్పల్,సెప్టెంబర్3,ప్రజాజ్యోతి** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని 2026 సెప్టెంబర్ 4న మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని పశువులు, గొర్రెలు, మేకల కబేళాలు, రిటైల్ మాంసం బీఫ్ దుకాణాలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. స్టాండింగ్ కమిటీ తీర్మానం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. జన్మాష్టమి రోజున మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో సంబంధిత కబేళాలు, మాంసం బీఫ్ విక్రయ కేంద్రాలు ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరూ అధికారులకు సహకరించి, ఆదేశాలను పాటించాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కోరారు.

# కస్తూరిబా గాంధీ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు..

## కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించిన విద్యార్థులు..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 03( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినులు కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. కృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థినులు పలువురిని అలరించారు. పండుగ విశిష్టతను ప్రిన్సిపాల్ మధురవాణి విద్యార్థినులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, ఝాన్సీ, మీనా, కళ్యాణి, సౌజన్య, లతా విద్యార్థినిలు పాల్గొన్నారు..

# సిఎంసి కమిషనర్‌తో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కోఆర్డినేషన్ సమావేశం

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి )** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) కమిషనర్ శ్రీమతి సృజన, ఐఏఎస్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధుల కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని వివిధ మున్సిపల్ సర్కిళ్ల పరిధిలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా వినాయక మండపాల వద్ద మరియు విగ్రహాల తరలింపు మార్గాల్లో రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, వినాయక నిమజ్జన ప్రదేశాల్లో అవసరమైన అన్ని సదుపాయాల కల్పన వంటి పనులను ఈ నెల 10వ తేదీలోపు పూర్తి చేయాలని సిఎంసి కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వినాయక చవితి ఉత్సవాలను నిబంధనలకు అనుగుణంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు



అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ పరిధిలోని వినాయక నిమజ్జన ప్రదేశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు, వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువుల్లో నీటి మట్టం తక్కువగా ఉన్న అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్, కో-కన్వీనర్లు నల్ల జై శంకర్ గౌడ్, బలరాం, , మహిళా ఇన్‌చార్జిలు సుహాసిని శక్తి, లీగల్ శివానందు, కవితా రెడ్డి, డివిజన్ కన్వీనర్లు పీ.బీ. శ్రీనివాస్, శంకర్, నాగరాజు ,మాధవులు, కో-కన్వీనర్లు హనుమయ్య, కేసారం రాజు, లానా, సిద్ధార్థ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరుబాట.

**కేసీఆర్ హయాంలో నిర్మించిన 2 బి హెచ్ కె ఇళ్ల కేటాయింపు, 22ఎ సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయం ముట్టడి.**

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి )** మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో దుండిగల్--గండిమైసమ్మ మండల తహశీల్దార్ కార్యాలయంలో ధర్నాకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్--గండిమైసమ్మ మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయాంలో నిర్మించిన 2 బి హెచ్ కె ఇళ్లను ఇప్పటికీ కేటాయింపునకు నోచుకోని అర్హులైన లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న 22ఎ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.భూములకు సంబంధించిన సమస్యల కారణంగా అనేక మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అర్హులైన ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల తహశీల్దార్ (ఎం ఆర్ ఓ ) వినతిపత్రం అందజేసి, 2బి హెచ్ కె ఇళ్ల కేటాయింపు, 22ఎ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ప్రజా



ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. పేదల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, పేదల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అపార్ట్మెంట్ కోసం ఇచ్చిన అనుమతులను రద్దు చేయండి కసిరెడ్డి భాస్కర్ రెడ్డి

**దీప్తి శ్రీనగర్ లో లేఅవుట్ ని పరిశీలించండి జెడ్ సి, డిసి సీఎంసి అధికారులు**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** సర్వే నెంబరు 151, దీప్తిశ్రీనగర్, హఫీజ్ పేట కిందకు వస్తున్న సర్కారీ శిఖం భూమిని దీప్తిశ్రీనగర్ సొసైటీ సర్వే నెంబర్ 30 సంవత్సరాల కింద లేఅవుట్ చేసిన 150 గా చూపిస్తూ... రిజిస్ట్రేషన్ చేసిన దీప్తిశ్రీనగర్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కోట్ల రూపాయలు దండుకుంది. దొంగ డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయగా పవన్ కుమార్ అనే బిల్డర్ నిర్మాణం జీహెచ్ఎంసీ నుంచి 2023 లో అనుమతి తీసుకొని ప్రారంభించారు. కానీ... 2020 లోనే ఇది సర్వే నెం. 151 సర్కారీ శిఖం భూమి అని జనం కోసం ఫిర్యాదుపై ఆర్డీవో చంద్రకళ సర్వే చేయించి తేల్చడం జరిగింది. 2023 లో కూడా జనం కోసం అధికారుల దృష్టికి తేగా, అధికారులు ఆపుతూ వస్తున్నా... బిల్డర్ పవన్ కుమార్ తో కొందరు రెవెన్యూ సిబ్బంది మిలాఖత్ అయి నిర్మాణం చివరిదశ వరకు వచ్చేలా సహకరించడం శోచనీయం. వాల్టా చట్టం, స్వాధీనం నోటీసును అందుకున్న శ్రీనివాసరావు ఉ బిల్డర్ పవన్ కుమార్ హైకోర్టును (డబ్లుపి నెంబర్. 4217 శీట 2026 తేది: 10.02.2026) ఆశ్రయించగా ... హైకోర్టు సర్వే చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని కేసును మూసి వేసింది.

ఈ సందర్భంగా జగన్నాటకం... దోబూచులాట కబ్జాదారు, రెవెన్యూ యంత్రాంగం మధ్య నడిచింది. నోటీసు ఇస్తే తేది: 13/05/2026 నాడు తీసుకోలేదని కబ్జా బిల్డింగ్ కు నోటీసు అంటించి పంచనామా పూర్తి చేయడం జరిగిందని గిర్దావర్ తన రిపోర్టులో ఇవ్వడం జరిగింది. ఆ నిర్మాణం పూర్తిగా సర్వే నెంబరు 151 సర్కారీ శిఖం గా తేల్చి 372.5 గజాలు చెరువు శిఖంగా తేల్చి రిపోర్టు తహసీల్దార్ కు ఇవ్వడం... నాటకీయంగా కబ్జాదారు మీ తహసీల్దార్ కార్యాలయం సర్వేపై మాకు నమ్మకం లేదని ఏడీ సర్వే కోసం దరఖాస్తు చేసుకోవడం ఏడీ సర్వే ట్రూ కాపీ ఒకటి తెచ్చి ఆ భూమిని సర్వే నెంబర్ 150 పట్టా భూమిగా కవరింగ్ లెటర్ పెట్టి తహసీల్దార్ కు సమర్పించడం చాలా అనుమానాస్పద లావాదేవీగా, అవినీతి కుంభకోణంగా జనం కోసం భావించి తేది: 20/07/2026 నాడు కలెక్టర్ మరియు రంగారెడ్డి ఏడీ లకు ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా జరిగిన చర్చలో రంగారెడ్డి ఏడీ ప్రమేయం లేకుండా కబ్జాదారు అధికారులను మేనేజ్ చేసుకొని తనకు అనుకూలంగా రిపోర్టు రాయించుకున్నాడని జనం కోసం అర్థం చేసుకున్నది. జనం కోసం ఫిర్యాదును నిజం చేస్తూ... జులై 2026 నాడు తమ సర్వే నిబంధనల ప్రకారం జరుగలేదని తహసీల్దార్ కు లెటర్ నెంబర్ ఏ 1/1136/2026.......07/2026 తేదీతో రాస్తూ...తమ ఏడీ కార్యాలయ అధికారులు చేసిన అవినీతిని కప్పి పుచ్చి వారిని కాపాడింది.ఇక అసలు కథ ఇక్కడ ప్రారంభమైంది. కబ్జాదారులు నిర్మాణం మరింత వేగవంతం చేయడంతో జనం కోసం విషయాన్ని తహసీల్దార్ మహిపాల్ రెడ్డి దృష్టికి తెచ్చింది. తహసీల్దార్ ను ఓ ఏసీబీ డీఎస్పీ, మరో ఐఏఎస్, అంతే కాకుండా రాష్ట్ర అత్యున్నత పదవిలో ఉన్న మంత్రి బంధువులు ప్రభావితం చేయడంతో... తహసీల్దార్ కార్యాలయం చర్యల క్రమం మందగించింది. అయినా జనం కోసం మరింత వత్తిడి పెంచడంతో రెవెన్యూ చట్టం 1905 ప్రకారం ఓ బ్యానర్ కడితే కబ్జాదారు దాన్ని బేఖాతరు చేసి పీకివేయడం జరిగింది. తహసీల్దార్ కార్యాలయం కబ్జాదారులకు సహకరిస్తున్నదేమో అనే అనుమానం కలుగుతున్నది.తిరిగి కబ్జాదారు హైకోర్టులో కేసు వేసి స్టెటస్కో ఆర్డరు తీసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తనకు సర్వే నోటీసు ఇవ్వకుండా సర్వే చేశారని హైకోర్టు



స్టెటస్కో ఆర్డర్ తెచ్చుకోవడం పూర్తిగా శేరిలింగంపల్లి తహసీల్దార్ వైఫల్యంగా జనం కోసం ఆరోపిస్తున్నది.కబ్జాదారును, ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన దీప్తిశ్రీనగర్ సొసైటీని చూసి శేరిలింగంపల్లి తహసీల్దార్ ఎందుకు జంకుతున్నారు? వెంటనే ప్రభుత్వ చెరువు శిఖం రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను పోలీసులకు ఇచ్చి క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టడం లేదు? స్టెటస్కో కేవలం నిర్మాణానికి మాత్రమే. వెంటనే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి తహసీల్దార్ మహిపాల్ రెడ్డిని 'జనం కోసం' డిమాండ్ చేస్తున్నది. లేనిచో తహసీల్దార్ చేతగానితనాన్ని కలెక్టర్ దృష్టికి అతి త్వరలోనే తీసుక రావడం జరుగుతుందని జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి హెచ్చరించారు.

# శ్రీ రామా నగర్ కాలనీలో షెడ్ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,సెప్టెంబర్3,ప్రజాజ్యోతి:** కాప్రా శ్రీ రామా నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన షెడ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. కాలనీ వాసుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మించిన ఈ షెడ్‌ను కాలనీ ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని



తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు టీజీకేమూర్తి,లక్ష్మినారాయణ, సతీష్ రెడ్డి శ్రీ రామా నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి. పెంటారెడ్డి, జనరల్ సెక్రటరీ టి. జగ్గారెడ్డి,ఉపాధ్యక్షులు,జి. నవీన్ గౌడ్,ఎన్.బాలునాయక్, జాయింట్ సెక్రటరీలు వి. విష్ణువర్ధన్ రావు,కె.కృష్ణ మోహన్, ట్రెజరర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.షెడ్ నిర్మాణానికి సహకరించిన దాతలు,పొలేపల్లి భారతి, కొండల రావులకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధే మా లక్ష్యం.. ప్రజలే మా ప్రాధాన్యం

**మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి**

**రూ.54 లక్షలతో సీసీ రోడ్ల పనులు ప్రారంభం**



**చేవెళ్ల, సెప్టెంబరు 03(ప్రజా జ్యోతి):** మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రత్యేక చొరవతో నగర అభివృద్ధి నిధుల నుంచి రూ.54 లక్షలతో 15, 16వ వార్డుల్లో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులను గురువారం ఆమె 15వ వార్డు కౌన్సిలర్ శైలజ ఆగి రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. వార్డుల్లో రహదారుల అభివృద్ధితో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల పనులు చేపడుతున్నామని చెప్పారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు సోలిపురం రుచిత బలవంత రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, బక్కారెడ్డి మాధవి యాదిరెడ్డి, కృష్ణా నాయక్, తాళ్లపల్లి నరసింహులు, పెద్దోళ్ల దయాకర్, కురువ మంగమ్మ మల్లేష్, కరికే మీనాక్షి సత్యనారాయణ, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి డప్పు సువర్ణ, దూత మల్లేష్, కో ఆప్షన్ సభ్యులు బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, ఫరిన్ ఖదీర్ పాషా, చాన్ పాషా, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదు కార్యక్రమంలో పాల్గొనని వారు 5,6 తేదీలలో పేర్లను సవరించుకోవాలి..

**మున్సిపల్ కమిషనర్ యోగేష్..**



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 03( ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో సర్ కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాలు వ్యత్యాసాలు ఉన్నవారికి నోటీసులు జారీ చేసి ఓటర్లకు హియరింగ్ నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ యోగేష్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కొందరు ఓటర్లకు నోటీసులు ఇచ్చిన ఇయర్ రింగ్స్ రాలేదని చెప్పారు. అలాంటివారు ఈనెల 5,6 తేదీలలో స్థానిక మున్సిపల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని, ఓటు సవరణకు రానివారు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు. సంబంధిత దస్తావేజులతో వచ్చి తమ ఓటును సవరించుకోవాలన్నారు. కొత్త ఓటు కొరకు ఫారం 6, సవరణ కొరకు ఫారం7,8 తీసుకొని పేర్లను నమోదు చేసి సమర్పించాలని ప్రకటనలో కోరారు.

# తలకొండపల్లి మండలంలో ప్రత్యేక ఓటర్ నమోదు డ్రైవ్ కు ఏర్పాట్లు పూర్తి



**తలకొండపల్లి,సెప్టెంబర్ 3 (ప్రజాజోతి):** ఓటర్ల నమోదు,సవరణల కోసం ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్ డేస్ లో భాగంగా తలకొండపల్లి మండలంలో శని, ఆదివారాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తలకొండపల్లి తహసీల్దార్ కే.రమేష్ కూమార్ గురువారం వెల్లడించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ శనివారం మరియు 7వ తేదీ ఆదివారం రెండు రోజుల పాటు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ ప్రత్యేక శిబిరాల్లో కొత్త ఓటరు నమోదు కోసం ఫారం-6,ఓటరు తొలగింపు కోసం ఫారం-7,ఓటరు కార్డులో సవరణలు,చిరునామా మార్పు,ఆధార్ అనుసంధానం కోసం ఫారం-8 సేవలు అందించడంతో పాటు ముసాయిదా ఓటర్ల జాబితాను కూడా అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ...18 ఏళ్లు నిండిన ప్రతి యువతి,యువకుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని,గ్రామాల్లో వలస వెళ్లిన వారు,మృతి చెందిన వారి ఓట్లను తొలగించడానికి,తప్పుల సవరణకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం సక్రమంగా జరిగేలా ఈఅర్ఓలు మరియు ఏఈఅర్ఓలు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పర్యవేక్షిస్తారని తహసీల్దార్ తెలిపారు.

# నిజాంపేట్ సర్కిల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటీయూసీ నేతల డిమాండ్.



కత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి) నిజాంపేట్ సర్కిలలో పని కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్. నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని పని చేసే కార్మికుల సమస్య పరిస్కారం చేయాలనీ ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శి మేకల బాలకృష్ణ, ఆశి. యాదయ్య ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ కు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని పని చేసే కార్మికులకు ప్రతి సంవత్సరం ఇచ్చే రెన్ కోర్టులు, గ్లావజ్, నూనెలు, చెప్పులు, చీపురులు ఇవ్వాలని ఆలాగే ప్రతి మూడు నెలకు ఒక సారి హెల్త్ చెక్కప్ చేయాలనీ వారు గుర్తు చేశారు. ఆలాగే కరీంనగర్లో సెప్టెంబర్ 6,7,8 తేదీలో జరిగే ఏఐటీయూసీ నాలుగవ రాష్ట్ర మహా సభకు పెద్ద ఎత్తున్న కార్మికులు పాల్గొనాలి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# డీజేలకు అనుమతి లేదు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**భక్తి శ్రద్ధలతో జరుపుకుందాం.. నిబంధనలు తప్పనిసరిగా పాటిద్దాం**

**మండపాలు, నిమజ్జన ఏర్పాట్ల బాధ్యత పూర్తిగా నిర్వాహకులదే**

**గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్**

**డీజేలకు అనుమతి లేదు.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**ఉప్పల్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ**





**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఉప్పల్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ ప్రజలకు సూచించారు. ఉత్సవాల సందర్భంగా చట్టం, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి మండప నిర్వాహకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.గురువారం బోడుప్పల్‌లోని ఆర్ కన్వెన్షన్ హాల్‌లో మేడిపల్లి పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీసీపీ వెంకటరమణ మాట్లాడుతూ, వినాయక మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు అన్ని ఏర్పాట్లు, భద్రతా చర్యల బాధ్యత మండప నిర్వాహకులదేనని తెలిపారు.

మండపాల ఏర్పాటుకు ముందే అనుమతులు

వినాయక మండపాలను ఏర్పాటు చేయాలనుకునే నిర్వాహకులు తప్పనిసరిగా స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి అనుమతి పొందాలని అలా పొందిన వారికి ఉచితంగా విద్యుత్ సరఫరా ఉంటుందని తెలిపారు. అలాగే అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖల నుంచి కూడా అవసరమైన అనుమతులు తీసుకోవాలని తెలిపారు. అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. మండపాల వద్ద విద్యుత్ తీగలు, లైటింగ్, జనరేటర్లు, అలంకరణలు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని చెప్పారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. లి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకూడదు

ప్రజా రవాణా, వాహనాల రాకపోకలకు ఆటంకం కలగని ప్రదేశాల్లోనే మండపాలు ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. ప్రధాన రహదారులు, ఇరుకైన వీధులు, ఆసుపత్రులు, పాఠశాలలు, అత్యవసర సేవలకు వెళ్లే మార్గాలను అడ్డుకునేలా మండపాలు ఏర్పాటు చేయరాదని తెలిపారు.నిర్వాహకులు అనుమతి తీసుకునే సమయంలోనే నిమజ్జనం తేదీ, సమయం, వెళ్లే మార్గం వివరాలతో కూడిన రూట్ మ్యాప్‌ను పోలీసులకు సమర్పించాలని అడిషనల్ డీసీపీ సూచించారు. నిర్ణయించిన నిమజ్జన మార్గాలనే వినియోగించాలని, పోలీసు సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. డీజేలకు అనుమతి లేదు

మండపాల వద్ద, ఊరేగింపుల్లో, నిమజ్జన కార్యక్రమాల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని వెంకటరమణ స్పష్టం చేశారు. అధిక శబ్దంతో డీజేలు, సౌండ్ సిస్టమ్‌లు వినియోగించడం వల్ల వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులు, ఆసుపత్రుల్లోని రోగులు ఇబ్బంది పడే అవకాశం ఉందని తెలిపారు.నిబంధనలను ఉల్లంఘించి డీజేలు వినియోగించినా, శాంతిభద్రతలకు భంగం కలిగించినా, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తి కార్యక్రమాలు ఇతరులకు అసౌకర్యం కలిగించకుండా నిర్వహించుకోవాలని సూచించారు.

ప్రజలు పాటించాల్సిన సూచనలు

జ మండపాల ఏర్పాటుకు ముందే పోలీస్, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అనుమతులు తీసుకోవాలి.

జ రహదారులు, అత్యవసర మార్గాలు, ప్రజా రవాణాకు అడ్డంకి లేకుండా మండపాలు ఏర్పాటు చేయాలి.

జ విద్యుత్ కనెక్షన్లు, వైర్లు, లైటింగ్ ఏర్పాట్లలో పూర్తి జాగ్రత్తలు పాటించాలి. జ మండపాల వద్ద అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన పరికరాలు సిద్ధంగా ఉంచాలి.

 జ నిమజ్జన తేదీ, సమయం, రూట్ మ్యాప్‌ను ముందుగానే పోలీసులకు అందించాలి. జ డీజేలు, అధిక శబ్ద పరికరాలు వినియోగించరాదు. నిమజ్జన సమయంలో పిల్లలు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. జ ఏదైనా అనుమానాస్పద ఘటన లేదా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఈ సమావేశంలో మేడిపల్లి ఏసీపీ బిట్టు మోహన్‌కుమార్, మేడిపల్లి సీఐ డి. జలంధర్‌రెడ్డి, ఘట్‌కేసర్ ట్రాఫిక్ సీఐ రవీందర్, అగ్నిమాపక శాఖ అధికారి చంద్రశేఖర్, విద్యుత్ శాఖ అధికారులు ఆర్. సత్యనారాయణరెడ్డి, సగ్గు హరనాథ్, బి. విక్రమ్‌తోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు,గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా బూస జంగయ్య మంగలి

**బూస జంగయ్య కు నియామక పత్రాన్ని అందజేసిన టిఆర్పి రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న**

**కొత్తూరు సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామానికి చెందిన బూస జంగయ్య మంగలి ఎన్నికయ్యారు.బుధవారం హైద్రబాద్ లోని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు.బూస జంగయ్య గతంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించి రాజకీయంలో రాటు దేలిన ఘనత జంగయ్యకు దక్కుతుందని తీన్మార్ మల్లన్న కొనియాడారు. షాద్ నగర్ నియోజకవర్గ ప్రాంతం నుండి వచ్చిన సీనియర్ నాయకులు నిజాయితీ,నిబద్ధత కలిగిన చురుకైన ఇలాంటి నాయకులు ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహించి నిబద్ధతగా నిలదొక్కుకొని నిలబడగల ఇలాంటి నాయకులే ప్రజలకు న్యాయం చేకూర్చెదని కొనియాడారు. బూస జంగయ్య మాట్లాడుతూ..నాపైన ఎంతో నమ్మకం పెట్టుకొని ఈ పదవి కట్టబెట్టినందుకు జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్,రాష్ట్ర క్రమశిక్షణ కమిటి అధ్యక్షులు నరసయ్య గౌడ్ మరియు జనార్ధన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల కోసం తీన్మార్ మల్లన్న అహర్నిషలు చేస్తున్న పోరాటానికి ఆకర్శితుడై పార్టీలో చేరినట్లు బూస జంగయ్య తెలిపారు. రాష్ట్ర అద్యక్షుడి ఆదేశాల మేరకు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తానని అన్నారు.తనపై నమ్మకంతో జిల్లా భాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానికి,రాష్ట్ర నాయకులకు బూస



జంగయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్ఐఈపీఐడీని సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్

**. సీఎం రేవంత్‌రెడ్డికి పాలనపై పూర్తి కంట్రోల్ పోయింది**

**. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి: ఈటల**

**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 3 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్‌లోని భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజెబిలిటీస్ సంస్థను మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా సంస్థలో దివ్యాంగులకు అందుతున్న సేవలను పరిశీలించి, అధికారులు, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ ఐ ఈ పి ఐ డిలో సేవలందిస్తున్న సిబ్బందిని ఎంపీ ఈటల రాజేందర్ అభినందించారు. సంస్థ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పిల్లల్లో ఉన్న మానసిక, మేధోపరమైన లోపాలను చిన్న వయసులోనే గుర్తించి, వారికి అవసరమైన చికిత్సను అందించేందుకు తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు.వయోజనులైన దివ్యాంగులు సమాజంలో స్వతంత్రంగా జీవించేలా కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల ద్వారా అవసరమైన సహాయక ఉపకరణాలు, విద్యా కిట్లు తదితరాలను ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పరిస్థితి దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలన్నట్లుంది

అనంతరం మంత్రి కొండా సురేఖ అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఈటల రాజేందర్ సమాధానమిచ్చారు.“దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి అన్నట్లుగా కాంగ్రెస్ పరిస్థితి ఉంది. కొండా సురేఖ వ్యవహారంతోనైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పరిస్థితి అర్థమై ఉండాలి” అని వ్యాఖ్యానించారు.ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి మేల్కొని, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని ప్రజలకు ఇచ్చిన



హామీలను గుర్తు చేసుకుని వాటిని అమలు చేయాలని కోరారు. “రేవంత్‌రెడ్డికి పాలనపై పూర్తి కంట్రోల్ పోయింది” అని విమర్శించారు.కొండా సురేఖ ఏ పార్టీలోకి వెళ్తారనేది పూర్తిగా ఆమె వ్యక్తిగత నిర్ణయమని ఈటల పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రకాల అక్రమాలకు పాల్పడుతోందని, ప్రజలు ఆ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని విమర్శించారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఎన్ ఐ ఈ పి ఐ డి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో అభివృద్ధి..సమస్యలకు పరిష్కారం!

**మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి**

**రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు త్వరలో శ్రీకారం..**

**తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలపై కౌన్సిల్‌లో చర్చ**





**చేవెళ్ల, సెప్టెంబరు 03(ప్రజా జ్యోతి):** పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలపై సభ్యులు చర్చించారు.త్వరలో రూ.15 కోట్ల పనులు 'నగరాభివృద్ధి పథకం' కింద రూ.15 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంపై సభ్యులు సమావేశంలో ప్రశ్నించారు. పనులు ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో ఉన్నాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని ఏఈ ప్రభాకర్ తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన ప్రాంతాల్లో అదనంగా బోర్‌వెల్స్ ఏర్పాటు చేయాలని కౌన్సిలర్లు కోరారు. విద్యుత్ సమస్యలపైనా చర్చ: వీధి దీపాలకు 'థర్డ్ వైర్' ఏర్పాటు చేయడంతోపాటు రహదారుల మలుపుల వద్ద అదనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని సభ్యులు ప్రతిపాదించారు. ఈ మేరకు ఇప్పటికే విద్యుత్ శాఖకు లేఖ రాసినట్లు మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి తెలిపారు. వార్డు సభ్యులు తమ పరిధిలోని సమస్యలను ఎప్పుడైనా మున్సిపల్ కార్యాలయానికి తీసుకొచ్చి అధికారుల దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు.సమన్వయంతో ముందుకు చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పట్టణ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తూ వాటిని వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు దూత మల్లేష్, దప్పు సువర్ణ, కరికే మీనాక్షి, బక్కారెడ్డి మాధవి, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సోలిపురం సుచిత, కుర్వ మంగమ్మ, తాళ్లపల్లి నర్సింలు, పెద్దోళ్ల దయాకర్, పైండ్ల మధుసూదన్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, బండారి శైలజ, కృష్ణా నాయక్, మంగలి కళ్యాణి, కో ఆప్షన్ సభ్యులు బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, ఎండి చాన్ పాషా, ఫరిన్ బేగం, మున్సిపల్ అధికారులు, మేనేజర్లు ఉమేందర్‌సింగ్, నరేందర్, అకౌంట్స్ ఆఫీసర్ కృష్ణయ్య, ఏఈ ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 22ఎ నిర్ణయానికి వ్యతిరేకంగా బిజేపీ పోరాటం -- ఇంద్రపార్క్ ధర్నాకు భారీగా తరలిరావాలి: ఈటల రాజేందర్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి )** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ మరియు డివిజన్ పైస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీ గిరివర్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా. ఎస్.మల్లారెడ్డి, ప్రబారి సేవెల్ల మహేందర్, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి కలిసి పాల్గొన్నాను. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో పార్టీ భవిష్యత్ కార్యచరణ గురించి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం 22ఎ వ్యతిరేకంగా ఇంద్ర పార్క్ లో జరిగే ధర్నా కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి దిగ్విజయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిధిలోని రాష్ట్ర స్థాయి నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సరిత రావు, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కో కన్వీనర్ శివాజీ రాజు, కొంపల్లి డివిజన్ నాయకులు అశోక్, శంకర్ నాయక్, మధు, ప్రకాష్ రావు, మహేశ్వర్ రెడ్డి, శేఖర్, అశ్విన్, శివుడు తదితరులు పాల్గొన్నారు...పెద్దబుద్దుల సతీష్ సాగర్(కొంపల్లి డివిజన్ అధ్యక్షులు, బిజెపి)

# కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై 8 రోజుల నిరసన కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి )** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ అన్న పిలుపుమేరకు గాజులరామారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మండల కార్యాలయం దగ్గర 22ఏ సమస్యను పరిష్కరించాలని మరియు ఇందిరమ్మ ఇళ్ళను అర్హులైన పేదవారికి అందజేయాలని గతంలో కేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను నిరుపేదలకు త్వరగతిన అందజేయాలని ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ వినతి పత్రం అందజేయడం జరిగింది కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున

# కళావతి నగర్‌లో మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: 291వ డివిజన్ షాపూర్ నగర్ పరిధిలోని కళావతి నగర్‌లో మల్టీపర్పస్ హాల్ (కమ్యూనిటీ హాల్) నిర్మాణానికి రూ.18 లక్షల నిధులు మంజూరు కాగా, ఈ సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని మల్టీపర్పస్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, కళావతి నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పలకృష్ణ, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, డీసీసీ సెక్రటరీ సంతోష్, గాదె వినోద్, కాలనీ సీనియర్ నాయకులు రజితా రత్నం, రజాక్, కృష్ణ, బుచ్చయ్య పతి, అచ్చమ్మ, నరసమ్మ, సంపంగి వెంకటేష్, అరుణ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజేపీ సీనియర్ నాయకులు కక్కిరేణి హరీష్‌ను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్,సెప్టెంబర్3,ప్రజాజ్యోతి:** ప్రమాదంలో గాయపడిన హబ్సి గూడ డివిజన్ బీజేపీ నాయకులు హరీష్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా హరీష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, చాందు పాషా ,సురం శంకర్, శ్రీను ,అద్వైత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ ఇయర్ రింగ్ పరిష్కారం సమర్థవంతంగా జరగాలి

**ఉప్పల్,సెప్టెంబర్3,ప్రజాజ్యోతి:** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026 నోటీసుల హియరింగ్ పరిష్కారం(సర్ -2026 హియరింగ్ ఉ డిస్పోషల్ అఫ్ నోటీసుస్)ఖచ్చితమైన ఓటర్ను నిర్ధారించే ప్రక్రియను వేగవంతం గా నిర్వహించాలని సంబందిత అధకారులను ఆదేశించి-రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి.ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం),ఓటర్ వెరిఫైయ బుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ ( వి వి పి ఏ టి ) బద్రపరిచిన గోదామును వివిద రాజాకీయా ప్రతినిధులు,అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి తనికి చేశారు.అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నోటీసుల హియరింగ్ ప్రక్రియలో భాగంగా గురువారం నర్సశీపల్లి, కీసర మండలం, మునీరాబాద్, మేడ్చల్ మండలం,దొమ్మర పోచంపల్లి,దుండిగల్ మండలం ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సర్ హియరింగ్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఓటును నిర్ధారించే ప్రక్రియ, ఎన్నికల సంఘం నిర్ధారించిన ధృవీకరిణ పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయి సహాయం, రికార్డుల పరిశీలన మరియు ధృవీకరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) హియరింగ్ ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను, సూపర్వైసర్లను, బిఎల్ఓలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశించారు.జిల్లాలో మ్యాప్పింగ్ జరగకుండా ఉన్న ఓటర్లుఓటర కార్డ్ లో ఉన్న వ్యత్యాసల (అనొమాలీస్) కేటగిరీలకు సంబంధించిన రికార్డులు, దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, నోటీస్ అందిన ఓటర్లు హియరింగ్కు హాజరయ్యే అభ్యర్థుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధృవీకరించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.అర్హత కలిగిన ఓటర్ల వివరాలు క్రమపద్ధతిలో నమోదు అయ్యేలా,సంబందిత పత్రాలపరిశీలనలోఅధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.నిర్దేశిత గడువు లోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు తగినంత సిబ్బందిని నియమించి,



రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలు,సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనులను కొనసాగించాలని సూచించారు. హియరింగ్ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలను సమీక్షించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఆర్డిఒ లు వెంకట రెడ్డి, శ్యామ్ సుందర్, ఏఈఆర్ఓలు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా.. కృష్ణాష్టమి వేడుకలు

శ్రీ సాయి చైతన్య, ప్రజ్ఞాత కిడ్స్ స్కూల్స్‌లో చిన్నారుల సందడి
కృష్ణుడి వేషాల్లో చిన్నారుల కనువిందు.. ఉట్టి కార్యక్రమంలో చరణ్ తేజ సందడి

**చేవెళ్ల, సెప్టెంబరు 03(ప్రజా జ్యోతి):** కృష్ణుడి వేషధారణలో ముస్తాబైన చిన్నారులు.. రాధమ్మ వేషంలో మెరిసిన బాలికలు.. ఉట్టి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు.. ఆటపాటలతో సందడిగా మారిన పాఠశాల ప్రాంగణం.. ఇలా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య హై స్కూల్, ప్రజ్ఞాత కిడ్స్ స్కూల్‌లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. నర్సరీ నుంచి యూకేజీ వరకు చదువుతున్న చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ తదితర



వేషధారణల్లో ముస్తాబై చూపరులను ఆకట్టుకున్నారు. చిన్నారుల ఆటపాటలు, ఉత్సాహభరిత కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. యూకేజీ విద్యార్థి బి.చరణ్‌తేజ ఉట్టి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని తోటి విద్యార్థులను అలరించాడు. ఉట్టి కొట్టి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు పండుగల విశిష్టతను తెలియజేయడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలో ప్రతి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇలాంటి వేడుకల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఐక్యతా భావం పెంపొందుతాయని అన్నారు. ప్రతి కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుతుండటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ధ్వజం
హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం
కాంగ్రెస్ హామీలపై బిఆర్ఎస్ శ్రేణుల పోరుబాట ర్యాలీ
మండల కేంద్రంలో రైతుల సమస్యలు - రైతు సదస్సు

**యాచారం, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పై జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల మోసాలపై చేపట్టిన బిఆర్ఎస్ పోరుబాటలో భాగంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్ఛ్య భాష భాష ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులంతా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మండల కేంద్రంలో 'రైతుల సమస్యలు - రైతు సదస్సు' నిర్వహించారు. పాల్గొన్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఇతరులు మాట్లాడారు. ప్రధానంగా ఫార్మాసిటీ రద్దు చేయిస్తామన్న హామీ ఏమయిందని ప్రశ్నించారు. రద్దు చేస్తామని హామీ ఇచ్చి రైతుల్ని మోసం చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ రైతుబంధు ఇచ్చారని రేవంత్ రైతుల పాలిట రాబందుల ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. 22 ఏ పేరుతో రైతుల్ని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలన్నీ 100 రోజుల్లో అమలు చేస్తామని వెయ్యి రోజులైనా అన్ని హామీలను అమలు చేయలేదని విమర్శించారు. వ్యవసాయ రంగంలో రైతుల్ని విస్మరించిందని యూరియా కొరత, రైతుబంధు, రైతు బీమా సమస్యలు ఎన్నో రైతులని వెంటాడుతూనే ఉన్నాయన్నారు.



కార్యక్రమంలో నాయకులు సత్తు వెంకట రమణా రెడ్డి, వంగేటి లక్ష్మా రెడ్డి, మొద్దు అంజి రెడ్డి, దండెం రామ్ రెడ్డి, చిక్కుడు గుండాలు, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, మాజీ సర్పంచ్ రాజు నాయక్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 22 నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలి

బాధిత ప్రజలకు న్యాయం చేయాలి
ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,సెప్టెంబర్3,ప్రజాజ్యోతి:** 22- నిషేధిత జాబితాలో చేర్చిన భూముల సమస్యను పరిష్కరించి,బాధిత ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మల్లాపూర్ శివ హోటల్ వద్ద నిర్వహించిన ర్యాలీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ.. 22-ాా పేరుతో ఏళ్ల తరబడి భూములపై ఆంక్షలు విధించడంతో అనేక మంది ప్రజలు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని అన్నారు.తమ సొంత భూములను




అమ్ముకోలేక, రిజిస్ట్రేషన్ చేసుకోలేక బాధపడుతున్న ప్రజలకు ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించి 22-ాా నిషేధిత జాబితానుంచి అర్హత కలిగిన భూములను తొలగించి,బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉదేవేందర్ రెడ్డి ప్రభుదాస్,శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భూ బాధితులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్యుయోలింగో తన 376 మిలియన్ల ఎయిర్‌టెల్ కస్టమర్లకు

12 నెలల సూపర్ సబ్‌స్క్రిప్షన్‌ను అందించనుంది
రియల్-టైమ్ ప్రాక్టీస్ కోసం ఏఐ-ఆధారిత వీడియో కాల్‌ను కలిగి ఉన్న ఈ భాగస్వామ్యం

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** ప్రపంచంలోనే అగ్రగామి మొబైల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ అయిన డ్యుయోలింగో, భారతదేశంలోని అతిపెద్ద టెలికమ్యూనికేషన్ సేవా ప్రదాతలలో ఒకటైన భారతీ ఎయిర్‌టెల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది.దీని ద్వారా ఎయిర్‌టెల్ యొక్క 376 మిలియన్ల సబ్‌స్క్రైబర్‌లకు 12 నెలల సూపర్ డ్యుయోలింగోను ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా అందించనుంది.ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యను అభివృద్ధి చేసి, దానిని సార్వత్రికంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో డ్యుయోలింగో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన భాషా అభ్యాస వేదికగా నిలుస్తోంది. దీని భాషా అభ్యాస యాప్, 40కి పైగా భాషలలో కోర్సులను అందిస్తుంది. భాషా అభ్యాసాన్ని ఆసక్తికరంగా,సులభంగా ప్రభావవంతంగా చేయడానికి ఇది చిన్న చిన్న పాఠాలు, గేమిఫికేషన్, వ్యక్తిగతీకరించిన అభ్యాసం మరియు ఏఐ-ఆధారిత ఫీచర్లను మిళితం చేస్తుంది. వినియోగదారులు డ్యుయోలింగోలో చెస్,గణితం,సంగీతాన్ని కూడా నేర్చుకోవచ్చు.ఈ భాగస్వామ్యం ద్వారా ఎయిర్‌టెల్ సబ్‌స్క్రైబర్లు డ్యుయోలింగో యొక్క ప్రీమియం,ప్రకటనలు లేని అభ్యాస అనుభవాన్ని పొందగలరు.ఇందులో అపరిమిత ఎనర్జీ, ఏఐ ఆధారిత రియల్-టైమ్ మాట్లాడే అభ్యాసం,వ్యక్తిగతీకరించిన వ్యాయామాలు తప్పుల సమీక్ష వంటివి ఉంటాయి.భాషా నైపుణ్యాలు విద్య, ఉద్యోగాలు,ప్రపంచవ్యాప్త అవకాశాలకు రోజురోజుకు ఒక మార్గంగా మారుతున్నాయి.ఈ భాగస్వామ్యం ద్వారా,ఎయిర్‌టెల్ లక్షలాది మంది వినియోగదారులకు ఒక నాణ్యమైన డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ను అందించి,







విభిన్నమైన వినియోగదారు అనుభవాలపై తన దృష్టిని మరింత విస్తరిస్తోంది.ఈ సేవ వినియోగదారులకు భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మరియు నిరంతర అభ్యాస అలవాట్లను అలవర్చుకోవడానికి సులభమైన,ఆసక్తికరమైన మార్గాన్ని అందిస్తుంది.సూపర్ డ్యుయోలింగో సబ్‌స్క్రిప్షన్ మొబైల్, వై-ఫై,డిటిహెచ్ వినియోగదారులందరికీ అందుబాటులో ఉంటుంది.వారు క్రెడిట్ కార్డ్ అవసరం లేకుండా ఎయిర్‌టెల్ యాప్ ద్వారా ఈ ఆఫర్‌ను పొందవచ్చు.ఈ భాగస్వామ్యంపై వ్యాఖ్యానిస్తూ,భారతదేశ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ రాశి ధనాని ఇలా అన్నారు,భారతదేశం మా అత్యంత ముఖ్యమైన మార్కెట్లలో ఒకటి, మరియు విద్యార్థులు,నిపుణులు,పెరుగుతున్న ప్రపంచ శ్రామిక శక్తి అవసరాల కారణంగా భాషా అభ్యసనం పట్ల ఆసక్తి పెరుగుతోందని మేము గమనిస్తున్నాము. భాష నేర్చుకోవడం అందుబాటులో,ఆసక్తికరంగా,రోజువారీ జీవితంలో సులభంగా ఇమిడిపోయేలా ఉండాలి. ఎయిర్‌టెల్‌తో మా భాగస్వామ్యం సూపర్ డ్యుయోలింగోను విస్తృత ప్రేక్షకులకు అందిస్తుంది, భారతదేశం అంతటా ఉన్న అభ్యాసకులకు మెరుగైన అభ్యాస అనుభవాన్ని,ప్రేరణ పొంది స్థిరమైన పురోగతి సాధించడానికి మరిన్ని మార్గాలను అందిస్తుంది.సూపర్ డ్యుయోలింగో, డ్యుయోలింగో యొక్క ప్రధాన అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తుంది.ఇది అభ్యాసకులకు ప్రాక్టీస్ చేయడానికి,పునశ్చరణ చేసుకోవడానికి మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి మరింత సౌలభ్యాన్ని అందిస్తుంది.ఇందులో భాగంగా,నిజ సమయంలో మాట్లాడే ప్రాక్టీస్ కోసం ఏఐ ఆధారిత సంభాషణలు కూడా ఉంటాయి.నిరంతర ప్రాక్టీస్,వాస్తవ ప్రపంచ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఫీచర్లతో, అభ్యాసకులు కేవలం పాఠాలను పూర్తి చేయడానికే పరిమితం కాకుండా,భాషను చురుకుగా ఉపయోగించడానికి ఎక్కువ సమయం వెచ్చించగలరు.

# గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

బోయిన్‌పల్లి ఎస్‌హెచ్ఓ.. నిర్వాహకులకు సూచనలు





**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 03. (ప్రజా జ్యోతి):** గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలని బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓ గణేశ్ ఉత్సవాల నిర్వాహకులకు సూచించారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో గణేశ్ మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ మాట్లాడుతూ.. ఉత్సవాల నిర్వహణలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, ధ్వని కాలుష్య నిబంధనలు, ప్రజల భద్రతకు సంబంధించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా నిర్వాహకులు సంయమనంతో వ్యవహరించాలని తెలిపారు.పోలీసులకు నిర్వాహకులు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఉత్సవాల సమయంలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పోలీసు అధికారులు, ఉత్సవ నిర్వాహకుల మధ్య సమన్వయం, పరస్పర అవగాహనతోనే గణేశ్ ఉత్సవాలను సురక్షితంగా, సామరస్యపూర్వకంగా నిర్వహించగలమని ఎస్‌హెచ్ఓ పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి గణేశ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# అభివృద్ధిలో కొర్విచెడ్‌ను ముందుంచుతా

వాడవాడలా వాటర్ ట్యాంకుల నిర్మాణం
గ్రామ పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం
సమస్యల పరిష్కారమే లక్ష్యం:
యువ నాయకుడు సర్పంచ్ పోలీస్ నవీన్ రెడ్డి






**బషీరాబాద్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొర్విచెడ్ గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ యువ నాయకుడు పోలీస్ నవీన్ రెడ్డి అన్నారు. గ్రామంలోని ప్రతి వీధిని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. చర్చి వెనకాల నుండి జెసిబి తో మురుగు కాలువను శుభ్రం చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా వాడవాడలా వాటర్ ట్యాంకుల నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని నవీన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో కొర్విచెడ్‌ను పరిశుభ్రత, మౌలిక వసతుల పరంగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు.



# సి ఆర్ ఫౌండేషన్ లో ఉపాధ్యాయులకు ఉచిత వైద్య శిబిరం

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ మావెరిక్స్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరం -- సి.ఆర్. పాలీ క్లినిక్, కొండాపూర్ లో జరిగింది.సెప్టెంబర్ 5 టీచర్స్ డే సందర్భంగా, హైదరాబాద్ మావెరిక్స్ రోటరీ క్లబ్ సి.ఆర్. పాలీ క్లినిక్ మరియు ఆనంద ఫౌండేషన్ సంయుక్తంగా జూబ్లీహిల్స్ ఫిల్మ్‌నగర్ బస్తీ నుండి వచ్చిన 17 మంది ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది.ఈ శిబిరంలో అందించిన సేవలు:ఉచిత గైనకాలజీ కన్సల్టేషన్,ఉచిత డెంటల్ చెక్-అప్,ఉచిత బీపీ, షుగర్, కంప్లీట్ బ్లడ్ పిక్చర్ పరీక్షలు,ఉచిత ఎక్స్-రే, ఈసీజీ,రోటరీ క్లబ్ సభ్యులు మరియు సి.ఆర్. పాలీ క్లినిక్ సిబ్బంది శిబిరం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించారు. ఉపాధ్యాయులు అందించిన సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, రోటరీ క్లబ్, ఆనంద ఫౌండేషన్, సి.ఆర్. పాలీ క్లినిక్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని, సమాజ ఆరోగ్యంపై రోటరీ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది అని అన్నారు.



# అక్రమ బ్లాస్టింగ్.. ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**పేలుడు పదార్థాలు, కంప్రెసర్ ట్రాక్టర్, మొబైల్స్ స్వాధీనం**

**యాచారం, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** ఏ అనుమతులు లేకుండా అక్రమంగా బ్లాస్టింగ్ కు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తుల్ని పోలీసులు అరెస్టు చేశారని సిఐ నందీశ్వర్ రెడ్డి చెప్పారు. నజ్దిక్ సింగారంలో సర్వే నెంబర్లు 144, 145, 153, 154లలో వాసవి వెంచర్ నిర్వాహకులు ప్రభుత్వ అధికారుల నుంచి అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలతో బ్లాస్టింగ్ కు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన కోడదల నాగేందర్ (27), శివరాత్రి రమేష్ (35) వ్యక్తుల్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుండి 33 జెలటిన్ స్టిక్స్, 50 మీటర్ల డిఎఫ్ వైర్, కంప్రెసర్ ట్రాక్టర్, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా చట్ట విరుద్దంగా పేలుడు పదార్థాలతో బ్లాస్టింగ్ పనులుకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయనున్నట్లు వెల్లడించారు.

# విద్యార్థుల.. ఆలోచనలకు పదును!

**'బ్రెయిన్ ఎక్సర్‌సైజెస్'తో విద్యార్థుల్లో సృజనాత్మకతకు శిక్షణ**
**మగ్గం వర్క్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు**



**చేవెళ్ల, సెప్టెంబరు 03(ప్రజా జ్యోతి):** సమస్యలను విభిన్న కోణాల్లో ఆలోచించి పరిష్కరించే నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించేందుకు చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'బ్రెయిన్ ఎక్సర్‌సైజెస్--అవుట్ ఆఫ్ ది బాక్స్ థింకింగ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. పజిల్స్, ఆలోచనా కార్యకలాపాలతో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. శిక్షకులు లావణ్య, హేమ వివిధ రకాల పజిల్స్, సమస్య పరిష్కార కార్యకలాపాలను నిర్వహించారు. ఒక సమస్యను ఒకే కోణంలో చూడకుండా భిన్న కోణాల్లో విశ్లేషించడం, సాంప్రదాయ ఆలోచనలకు భిన్నంగా పరిష్కారాలను అన్వేషించడం వంటి అంశాలను ఆచరణాత్మకంగా వివరించారు. సుమారు 75 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నైపుణ్యాలకు.. సర్టిఫికెట్లు విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు నిర్వహించిన మగ్గం వర్క్ శిక్షణను పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. సీత రంజిత్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డి విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు. విద్యతోపాటు వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.కాంచనలత మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలు వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువ బాడీబిల్డర్ కార్తీక్ చారికి బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయి కిరణ్ ఘన సన్మానం



**ఉప్పల్,సెప్టెంబర్3,ప్రజాజ్యోతి:** హైదరాబాద్‌లో ఆగస్టు 29, 30 తేదీల్లో నిర్వహించిన ఐసీన్ హైదరాబాద్ నేషనల్ బాడీబిల్డింగ్ ఛాంపియన్షిప్ లో రామంతపూర్‌కు చెందిన 26 ఏళ్ల వడ్ల కార్తీక్ చారి ప్రతిభ కనబరిచి మూడు పతకాలు సాధించారు.మొదటిసారిగా పాల్గొన్న కార్తీక్ చారి వీవఅ'ం మెన్స్ బాడీ బిల్డింగ్- ఫస్ట్ టైమర్ ఫస్ట్ విభాగంలో 2వ స్థానం, మెన్స్ మస్కలే మోడల్ విభాగంలో టాప్ 5, మెన్ ఫిట్నెస్ ఫస్ట్ టైమర్ విభాగంలో పార్టిసిపేషన్ మెడల్ సాధించారు.మొదటి ప్రయత్నంలోనే మూడు పతకాలు సాధించి రామంతపూర్ కు గర్వకారణంగా నిలిచిన కార్తీక్ చారిని గడ్డం సాయి కిరణ్ ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తు లో మరిన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దారం వెంకటేష్ పవన్ ఈ సందర్భంగా కార్తీక్ చారి తల్లిదండ్రులు వడ్ల శ్రీనివాస్ చారి, వడ్ల జ్యోతి ఆయన కోచ్ చక్రవర్తికి అభినందనలు తెలిపారు. "యువత క్రీడల్లో రాణిస్తే సమాజానికి స్ఫూర్తి --- కార్తీక్ చారి విజయం మరెందరో యువతకు ఆదర్శం."కావాలి అన్నారు

# ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.25,016 విరాళం అందజేత



**తలకొండపల్లి,సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామ శివారులో కల్వకుర్తి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న పురాతన శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గ్రామస్తులు,భక్తుల సహకారంతో ఆలయాన్ని నూతనంగా నిర్మించేందుకు ఆలయ కమిటీ చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా గ్రామానికి చెందిన ఎన్నం వెంకటేశ్వర రెడ్డి తన వంతు సహాయంగా గురువారం రూ.25,016 రూపాయలనువిరాళంగా ప్రకటించి, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.గొప్ప మనసుతో భక్తి భావంతో అందించిన ఈ విరాళం ఆలయ నిర్మాణానికి ఎంతో తోడ్పడుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...పబ్బతి ఆంజనేయస్వామి ఆలయం గ్రామానికి ఎంతో ప్రతిష్టాత్మకమైనదని,భక్తులందరూ ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు.విరాళం అందించిన వెంకటేశ్వర రెడ్డికి,వారి కుటుంబానికి ఆ ఆంజనేయస్వామి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీధర్ రెడ్డి,శెట్టి రాజశేఖర్,మధుసూదన్ రెడ్డి,భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంగాయపల్లిలో అంగరంగ వైభవంగా బోనాల సంబరాలు



**తలకొండపల్లి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంగాయపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి,మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలను గ్రామ పెద్దలు,యువకుల ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ బోనాల కార్యక్రమానికి రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని పోచమ్మ,మైసమ్మ దేవాలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఎల్లవేళలా సిరిసంపదలతో,సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని రైతుల పంటలు సమృద్ధిగా పండి రైతుల ఇంట్లో సిరిసంపదలు కలగాలని అమ్మవార్లను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెరుమాళ్ల నరేష్,పబ్బ రమేష్,మాజీ వార్డు సభ్యులు వేదం ఉదయ శంకర్,అనురాధ తిరుపతయ్య,యువ నాయకులు పబ్బ సంపత్ కుమార్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


# సెప్టెంబర్ 10న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జలసౌధలో ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం**



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:**సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఠజీూజ కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమానికి సంబంధించి ఈరోజు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, జలసౌధలో ఠజీూజ కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన "చలో హైదరాబాద్" కార్యక్రమానికి ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉద్యోగుల ప్రధాన సమస్యలైన జ్రూూ రద్దు చేసి ూూూ పునరుద్ధరణ, పెండింగ్‌లో ఉన్న ూ=జ బకాయిల చెల్లింపు, ఉద్యోగుల ఆరోగ్య పథకం (చీజుూ)ను సమర్థవంతంగా అమలు చేయడం తదితర డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా జాయింట్ సెక్రటరీలు మొహమ్మద్ గౌస్, విద్యాసాగర్, ఇంజినీరింగ్ ఫోరం అధ్యక్షులు బండి శ్రీనివాస్, ఇరిగేషన్ ఉద్యోగులు విజయలక్ష్మి, రామాదేవి, అర్చన, సంధ్య, తేజస్విని, పల్లవి, ఉదయ్ కిరణ్, ఎం.ఏ. ఖదీర్, సాద్ అహ్మద్, సునీల్, వీరశేఖర్, నిఖిల్, రామరాజు, లక్ష్మి, భవాని, శ్రీకళ, కల్పన, ప్రదీప్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 10న నిర్వహించే "చలో హైదరాబాద్" కార్యక్రమానికి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఠజీూజ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# అనధికార నిర్మాణాలపై సీఎంసీ కూల్చివేతలు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలపై క్షేత్రస్థాయి తనిఖీలు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను నేడు కూడా కొనసాగించారు.నేటి తనిఖీలలో సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు 21 అనధికార నిర్మాణాలను గుర్తించాయి. కొనసాగుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా 31 కూల్చివేతలు చేపట్టగా, 9 నోటీసులు జారీ చేశారు.జోన్‌ల వారీగా నేటి కూల్చివేతలు
సెరిలింగంపల్లి జోన్ -- 12,కూకట్‌పల్లి జోన్ -- 7, కుత్బుల్లాపూర్ జోన్ -- 12,భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించేందుకు మూడు జోన్‌ల పరిధిలో సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయి గుర్తింపు, తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగిస్తున్నాయి.గుర్తించిన అన్ని అనధికార నిర్మాణాలపై నిర్దేశిత విధానం,వర్తించే నిబంధనలకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత టౌన్ ప్లానింగ్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను కమిషనర్, సీఎంసీ ఆదేశించారు.అనధికార నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనలను నివారించేందుకు సీఎంసీ అవసరమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగిస్తుంది అని హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి సృజన తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. డ్రైవర్ మృతి



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి:** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగి, డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన చోటుచేసుకుంది. మహేశ్వరం మండలం, రావిర్యాల సమీపంలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్-13 వద్ద, గురువారం తెల్లవారుజామున, శంషాబాద్ నుంచి బొంగులూరు వైపు ఉక్కు కడ్డీలతో వెళ్తున్న భారీ వాహనాన్ని, వెనుక నుంచి కూరగాయలతో వచ్చిన బొలెరో ఢీకొట్టడంతో, బొలెరో డ్రైవర్ శివ (22) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రి తరలించి, కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# బైక్ ర్యాలీలో ధర్నాకు చేరుకున్న రామంతపూర్ బిఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి గంధం నాగేశ్వరరావు



**ఉప్పల్,సెప్టెంబర్3,ప్రజాజ్యోతి:** రామంతాపూర్ డివిజన్ వెంకటరెడ్డి నగర్ డివిజన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వరరావు అద్వర్యం లో ఉప్పల్ చౌరస్తాలో ధర్నా ప్రోగ్రాం లో బైక్ ర్యాలీగా బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు మహిళా సోదరీమణులు మరియు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థికసాయం



**తలకొండపల్లి,సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామ పంచాయతీకి చెందిన జోగు వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మానవతా సాయం అందించారు.పడకల్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తో కలిసి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబానికి రూ.5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బురిగళ్ల నరసింహ,జోగు రామచంద్రయ్య,తుళ్ల తిరుపతి గౌడ్,ఎండి బషీర్,ఎండి గౌస్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హోమియో వైద్య శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సోమాజిగూడ ఎమ్మెల్సీ నర్సింగ్ విద్యార్థులు



**ఉప్పల్,సెప్టెంబర్3,ప్రజాజ్యోతి:**ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సోమాజిగూడ కు చెందిన ఎం ఎస్ సి నర్సింగ్ విద్యార్థులు స్టడీ టూర్ లో భాగంగా గురువారం జేఎస్పిఎస్ జిహెచ్ఎంసి రామంతాపూర్ ని సందర్శించి హోమియో వైద్య శాస్త్రం గురించి అధ్యయనం చేశారు ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అన్ని వైద్య విధానాలకు కొన్ని పరిమితులు ప్రయోజనాలు ఉంటాయని ప్రజల ఆరోగ్యమే మహా లక్ష్యం గా అన్ని వైద్య విధానాలు కలిసి పనిచేయాలని హోమియోపతి వైద్య విధానం ప్రాముఖ్యతను వివరించారు కార్యక్రమలో డా లింగరాజు ప్రిన్సిపాల్, హాస్పిటల్ సూపరిండెంట్ డా విజయ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా పార్థసారథి,వైద్యాధికారులు సోమ్యా,గీత,లలిత,నర్సింగ్ అధికారులు శ్రీలక్ష్మి,సునీత, ఆదిలక్ష్మి స్వాతి పాల్గొన్నారు

# పల్లవి కిడ్జ్ పాఠశాలలో.. కృష్ణాష్టమి వేడుకలు!

**కృష్ణుడు, రాధమ్మ వేషధారణలో చిన్నారుల సందడి**




**చేవెళ్ల సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి):**భక్తి, ఆనందం, సంప్రదాయాల మేళవింపుతో పల్లవి కిడ్జ్ స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధమ్మ వేషధారణలో ముస్తాబై అలరించారు. పాఠశాల ప్రాంగణం చిన్నారుల సందడితో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. వేడుకల్లో స్కూల్ డైరెక్టర్లు శ్రీకాంత్, క్రాంతి, ప్రిన్సిపాల్, పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి బాల్యలీలలను తలపించేలా చిన్నారుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి భావాలను పరిచయం చేయాలనే ఉద్దేశంతో వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యాయులు కూడా భక్తిభావంతో వేడుకల్లో భాగస్వాములయ్యారు. అందరి సమిష్టి కృషితో కృష్ణాష్టమి వేడుకలు ఆహ్లాదకరంగా సాగాయి. "విద్యతో పాటు విలువలు సంస్కృతితో పాటు సంస్కారం" అనే లక్ష్యంతో పల్లవి కిడ్జ్ స్కూల్ విద్యార్థుల్లో విలువలు, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పిస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులు ప్రతి చిన్నారి జీవితంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# నీ ఆత్మస్థైర్యమే నీ జీవితం

## బయటి ప్రపంచాన్ని గెలవాలంటే ముందుగా మనలోని భయాన్ని జయించాలి

**నాగారం, సెప్టెంబర్ 3:** నేటి యువత అపారమైన అవకాశాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచస్థాయి విద్యా--ఉద్యోగ అవకాశాల మధ్య ఎదుగుతోంది. అయితే అవకాశాలు పెరిగినంత మాత్రాన విజయాలు సాధ్యం కావు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి జ్ఞానం, నైపుణ్యం, కృషితో పాటు ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ధర్మబద్ధమైన ఆలోచన, నైతిక విలువలు అత్యంత అవసరమని సి. హెచ్. కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు. సి. హెచ్. కాశీ విశ్వనాథ్, మేనేజింగ్ డైరెక్టర్, వేణు ఫీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వైస్ ప్రెసిడెంట్, ఐపీజీఏ--తెలంగాణ స్టేట్ బ్రాంచ్ మాట్లాడుతూ, "నీ ఆత్మస్థైర్యమే నీ జీవితం" అనే భావన ప్రతి యువకుడి జీవితానికి మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. సనాతన ధర్మం మనిషిలోని అంతర్గత శక్తిని గుర్తించి, ధర్మబద్ధమైన మార్గంలో జీవించడానికి ప్రేరణనిస్తుందని ఆయన వివరించారు. ఆత్మస్థైర్యం అంటే అహంకారం కాదని, ఇతరులను తక్కువ చేసి తాను గొప్పవాడినని భావించడం కాదని, కష్టాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా నిలబడటం, వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకోవడం, న్యాయమైన మార్గాన్ని విడిచిపెట్టకుండా ముందుకు సాగడం నిజమైన ఆత్మస్థైర్యమని పేర్కొన్నారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుడికి అందించిన జీవన సందేశాలు నేటి యువతకు కూడా ఎంతో ప్రాసంగికమని తెలిపారు. ఫలితాల గురించి అధికంగా ఆందోళన చెందకుండా, తమ కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించడం యువత అలవర్చుకోవాలని సూచించారు. పరీక్షలో వైఫల్యం, ఉద్యోగం రాకపోవడం, వ్యాపారంలో నష్టం లేదా జీవితంలో ఎదురయ్యే ఏదైనా ప్రతికూల పరిస్థితి అంతిమ ఓటమి కాదని, వాటిని అనుభవాలుగా స్వీకరించి మరింత శక్తితో ముందుకు సాగాలని అన్నారు. ప్రస్తుత కాలంలో యువత ఎదుర్కొంటున్న మరో ప్రధాన సమస్య ఇతరులతో పోల్చుకోవడమని ఆయన పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో కనిపించే ఇతరుల విజయాలను చూసి తమ జీవితాన్ని తక్కువగా అంచనా వేయడం సరికాదన్నారు. ప్రతి వ్యక్తి జీవితం ఒక ప్రత్యేక ప్రయాణమని, నిన్నటి తనతో పోలిస్తే ఈ రోజు తాను ఎంతగా ఎదిగాడన్నదే నిజమైన విజయానికి కొలమానం కావాలని సూచించారు.

ఆధునికతను స్వీకరించడంతో పాటు భారతీయ విలువలను కాపాడుకోవడం యువత బాధ్యత అని కాశీ విశ్వనాథ్ అన్నారు. ప్రపంచ స్థాయిలో పోటీపడే నైపుణ్యాలను యువత పెంపొందించుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, నాయకత్వ లక్షణాలు, సంభాషణా నైపుణ్యం, సమస్య పరిష్కార సామర్థ్యం, సమయపాలన వంటి అంశాల్లో ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అదే సమయంలో తల్లిదండ్రుల పట్ల గౌరవం, గురువుల పట్ల కృతజ్ఞత, సమాజం పట్ల బాధ్యత, దేశం పట్ల నిబద్ధత, ప్రకృతి పట్ల ప్రేమ వంటి విలువలను జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. "ప్రపంచాన్ని జయించాలనే లక్ష్యం ఉండాలి.. కానీ మన విలువలను కోల్పోయే విధంగా కాదు. సంపద సంపాదించాలి.. కానీ ధర్మాన్ని విడిచిపెట్టి కాదు. పదవి పొందాలి.. కానీ వ్యక్తిత్వాన్ని కోల్పోయి కాదు" అనే జీవన దృక్పథాన్ని యువత అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. డిజిటల్ యుగంలో సాంకేతికతను వివేకంతో వినియోగించడం కూడా యువతకు అత్యవసరమని తెలిపారు. సామాజిక మాధ్యమాలకు బానిస కాకుండా వాటిని జ్ఞానం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ప్రపంచ అవగాహన కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, పుస్తక పఠనం,




వ్యాయామం, కుటుంబంతో అనుబంధం, ఆత్మపరిశీలనకు యువత సమయం కేటాయించాలని అన్నారు. "వేర్లు భారతీయ విలువల్లో ఉండాలి.. రెక్కలు ప్రపంచాన్ని తాకాలి" అనే స్ఫూర్తితో యువత ప్రపంచ పౌరులుగా ఎదగాలని కాశీ విశ్వనాథ్ ఆకాంక్షించారు. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మంలోని మానవతా విలువలను గౌరవిస్తూ ప్రపంచ స్థాయిలో తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు.

యువత తనలోని భయాన్ని జయించి, అలసత్వాన్ని అధిగమించి, క్రమశిక్షణతో ముందుకు సాగితే అసాధ్యమనుకున్న లక్ష్యాలను సైతం సాధించగలదని ఆయన అన్నారు. ఆత్మస్థైర్యం ఉన్న యువతే బలమైన కుటుంబానికి, బాధ్యతాయుతమైన సమాజానికి, అభివృద్ధి చెందిన భారతదేశానికి పునాది అని పేర్కొన్నారు. "నీ వేర్లు విలువల్లో ఉండాలి.. నీ అడుగులు ధర్మంలో ఉండాలి.. నీ చూపు లక్ష్యంపై ఉండాలి.. నీ కృషి ప్రపంచ స్థాయిలో ఉండాలి."

# పలు సమస్యలపై సిఎంసి కమిషనర్ కు వినతి పత్రం

**అంజయ్య నగర్ గచ్చిబౌలి ఇంద్రానగర్ పలు సమస్యలపై అభివృద్ధి పనులపై సిఎంసి కమిషనరులు కలిసిన రవికుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** అంజయ్య నగర్ డివిజన్,గచ్చిబౌలి డివిజన్ ఇందిరా నగర్ సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరిన....బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.అంజయ్య నగర్, గచ్చిబౌలి ఇందిరా నగర్ లలో నెలకొన్న పలు సమస్యలపై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన ని కలిసి ప్రజా ప్రయోజనార్థం సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేసిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల జరిగిన హైడ్రా కూల్చివేతల వలన భవనం మరియు బాత్రూంలు దెబ్బతిన్నాయని వాటికి మరమత్తులు చేపట్టి పునరుద్ధరించాలని, లాగే అంజయ్య నగర్ మరియు ఇందిరా నగర్ స్మశానవాటిక లలో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కావున అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు, బెల్ట్ షాపులు నిర్వహణ పై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ప్రజలు మెయిన్ రోడ్ దాటాలంటే చాలా ప్రమాదకరంగా ఉందని , ఆక్సిడెంట్ లు కూడా జారుతున్నాయి కావున ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన చేపట్టాలన్నారు, ఖాళీస్థలాలు కబ్జాకు గురి కాకుండా వాటిలో అంగన్వాడీ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు,అలాగే వినాయక నిమజ్జనం సమయంలో ప్రజలకు భక్తులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు తలెత్తకుండా, రోడ్లపై ఉన్న గుంతలు గుర్తించి మరమత్తులు చేయాలని, రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తుండటం వలన ప్రజలకు ఇబ్బందులు కావున రోడ్ విస్తరణ పనులు చేపట్టాలని, కాలనీలలో పనికిరాకుండా ఉన్న కేబుల్ వైర్లు తొలగించి, వీధిలైట్లు లేని ప్రదేశాల్లో లైట్లు ఏర్పాటు చేయాలని, రోడ్లపై చెత్తాచెదారం, మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని,కమిషనర్ కూడా సానుకూలంగా స్పందిస్తూ అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకుని పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,కార్యదర్శి మణిభూషణ్,మాణిక్ రావు, డివిజన్ అధ్యక్షులు రవి నాయక్, జితేందర్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు విజయేందర్, సీనియర్ నాయకులు గణేష్, సంజీవ్, వెంకటేష్,ఆమని, సహదేవ్, ధనరాజ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10న "చలో హైదరాబాద్ -- మహా ధర్నా" విజయవంతం చేయడానికి ఎశీణ శాఖల్లో సన్నాహక సభలు






**హైదరాబాద్, సెప్టెంబర్ 3, 2026:** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (ు+జుజీూజ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10, 2026న నిర్వహించనున్న "చలో హైదరాబాద్ -- మహా ధర్నా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ు+జుజీూజ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ు+జుజీూజ హైదరాబాద్ సిటీ చైర్మన్ శ్రీ కట్కూరి శ్రీకాంత్, కన్వీనర్ శ్రీ వెంకట్ గండూరి, ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ హరికృష్ణ పంతులు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ శ్రీ ఎం.బి. కృష్ణా యాదవ్ మరియు ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ కుర్రాడి శ్రీను గార్ల ఆధ్వర్యంలో వివిధ ఎశీణ శాఖల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ, ఆబ్కారీ శాఖ, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్, ప్రజారోగ్య వైద్య విధాన పరిషత్ తదితర శాఖల్లో ఉద్యోగులతో సన్నాహక సమావేశాలు నిర్వహించి, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఉద్యోగులను చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్యోన్ముఖులను చేస్తూ, సెప్టెంబర్ 10న పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ు+జుజీూజ హైదరాబాద్ సిటీ చైర్మన్ శ్రీ కట్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మన డిమాండ్లు సాధించుకోవాలంటే ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకట్ గండూరి, శ్రీ ఎం.బి. కృష్ణా యాదవ్, శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి, శ్రీ పంతులు హరికృష్ణ, శ్రీ నాగిరెడ్డి, శ్రీ కుర్రాడి శ్రీను, శ్రీ రాజ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని, సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో అర్మానీ రాజు, టి.ఎల్. స్వామి, వేదిక్, శ్రీధర్, ఖదీర్, కిరణ్, దాస్, హరి, క్రాంతి, ప్రభాకర్, సుజాత, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అలాగే, సెప్టెంబర్ 10న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమానికి సంబంధించిన "ఉద్యోగ పోరుబాట" గీతాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు.జుజీూజ హైదరాబాద్ సిటీ ం హైదరాబాద్ జిల్లా

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల వేడుకకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం అందజేత

**తలకొండపల్లి,సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యాశాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న ఇందు ఇబ్రహీంపట్నం ఇంజనీరింగ్ కాలేజీ,మంగల్ పల్లిలో జరగనున్న జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ ఆహ్వాన పత్రికను తలకొండపల్లి మండల విద్యాధికారి చాంప్లా నాయక్ గురువారం హైదరాబాదులోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను సత్కరించనున్నట్లు ఎంఈవో తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించగా,ఆయన సానుకూలంగా స్పందించి హాజరవుతానని హామీ ఇచ్చినట్లు ఎంఈవో పేర్కొన్నారు.



# గొల్లగూడెం లక్ష్మమ్మకు ఘన నివాళి

**లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన యాదిరెడ్డి కుటుంబ సభ్యులు**



**షాబాద్ సెప్టెంబర్ 03 ( ప్రజాజ్యోతి )** షాబాద్ మండల పరిధిలోని రుద్రారం గ్రామ మాజీ సర్పంచ్ గొల్లగూడెం లక్ష్మమ్మ దినకర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి గొల్లగూడెం యాదిరెడ్డి కుటుంబ సభ్యులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మమ్మతో తమకున్న అనుబంధాన్ని, ఆమె గ్రామానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. మాజీ సర్పంచ్‌గా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఆమె చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం పట్ల లక్ష్మమ్మకు ఉన్న అభిమానం అభినందనీయమన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ గ్రామ అభివృద్ధిలో ఆమె తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. లక్ష్మమ్మ మరణం గ్రామ ప్రజలకు తీరని లోటని, ఆమె సేవలను గ్రామస్తులు ఎప్పటికీ మరువరని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొని లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

# సిల్వర్ డేల్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారుల సందడి**



**చేవెళ్ల, సెప్టెంబరు 03(ప్రజా జ్యోతి):** చేవెళ్ల కేంద్రంలోని సిల్వర్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం నిర్వహించారు. చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబైన చిన్నారులు సందడి చేశారు. విద్యార్థులు ఉపన్యాసాలు, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సునీతారెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడు భగవద్గీత ద్వారా మానవ జీవితానికి అందించిన బోధనలు, వాటి ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు. కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రెస్పాండెంట్ మోహన్‌చారి, ప్రిన్సిపల్ సునీతారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలి

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో నిరసన ప్రదర్శనలు, బైక్ ర్యాలీలు**



**ఉప్పల్,సెప్టెంబర్3,ప్రజాజ్యోతి** ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శాసనసభకు రాకుండా, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా ఎప్పుడూ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారన్నారు.అయినప్పటికీ కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదాలో జీతభత్యాల కోసం రూ.1.24 కోట్లు, భద్రత, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఇతర వసతుల కోసం మరో రూ.21 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు అవుతుందన్నారు.కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని డివిజన్లలో బైక్ ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. నాచారం, హెచ్ఎంటి కాలనీ మల్లాపూర్ మిర్పెట్ హెచ్ బి కాలనీ శక్తిసాయి నగర్ డివిజన్ల పరిధిలో గురువారం చేపట్టిన బైక్ ర్యాలీ, నిరసన ప్రదర్శనకు పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇదే డిమాండ్ తో ఈనెల 6న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరసన సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# మజీద్‌పూర్‌లో బెల్ట్ షాపుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి




అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని మజీద్‌పూర్ గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలు (బెల్ట్ షాపులు) నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం తోపాటు గ్రామ సభ తీర్మానం కూడా చేసింది. ఈ మేరకు తీర్మాన ప్రతిని అబ్దుల్లాపూర్ ఎస్సై సైదులు కు గ్రామపంచాయతీ పాలకవర్గం అందజేశారు. గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మహిళలు, యువత ఇబ్బందులకు గురవుతున్నారని, కుటుంబాల్లో సమస్యలు ఏర్పడుతున్నాయని తీర్మానంలో పేర్కొన్నారు. అక్రమంగా మద్యం విక్రయించే కేంద్రాలపై నిఘా ఉంచి, వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సై సైదులు ను కోరారు. ఈ సందర్భంగా మజీద్‌పూర్ సర్పంచి మేడిపల్లి ప్రియా చంద్రశేఖర్ మాట్లాడుతూ, గ్రామంలో శాంతిభద్రతలు, ప్రజల ఆరోగ్యం కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అక్రమ మద్యం విక్రయాలను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ ప్రజల సహకారంతో మజీద్‌పూర్‌ను ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఆస్తుల రిజిస్ట్రేషన్లకు అడ్డంకిగా 22-ఏ జాబితా



**అల్వాల్, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)** అల్వాల్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు పరిధిలోని కనాజిగూడ పద్మావతి కాలనీలో 22-ఏ నిషేధిత జాబితాలో కాలనీ స్థిరాస్తులు ఉండటాన్ని నిరసిస్తూ మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. 22-ఏ నిషేధిత జాబితా కారణంగా కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆస్తుల కొనుగోలు, అమ్మకాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో సమస్యలు తలెత్తుతున్నాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కాలనీ వాసులు తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రాన్ని మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్‌కు అందజేశారు. ప్రభుత్వం స్పందించి పద్మావతి కాలనీని 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి, ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవయ్య, వీరేష్, ప్రభాకర్, మోసిన్, మురళీ గౌడ్, జేడీ నర్సింగ్, మైవాన్, తాజ్‌బాయి, ఫరీద్, విజయశేఖర్, జనార్దన్, రాజశేఖర్, సికిందర్, సత్యనారాయణ, మనోజ్‌తో పాటు కాలనీ వాసులు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ జాబితా నుంచి కాలనీలకు విముక్తి కల్పిస్తాం



**అల్వాల్ సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** 192, 193 డివిజన్ల పరిధిలోని పలు కాలనీలకు సంబంధించిన స్థిరాస్తులు 22ఏ నిషేధిత జాబితాలో ఉండటంతో, ఆ జాబితా నుంచి కాలనీలను తొలగించి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆస్తుల అమ్మకం, కొనుగోలు, రిజిస్ట్రేషన్ల సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ నగర్ కాలనీ, ఎగ్జిక్యూటివ్ కాలనీకి చెందిన ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 22ఏ నిషేధిత జాబితా నుంచి ఆయా కాలనీలను తొలగించేందుకు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని శాంతి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు సాహూ, సరిత, మధుసూదన్‌రావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు శ్రీధర్‌గౌడ్, సురేష్, చరణ్‌గిరి, యాదగిరిగౌడ్, హనుమంతు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**కంటోన్మెంట్ 5వ వార్డు అధ్యక్షుడు పెద్దాల నరసింహా**



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 03. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ 5వ వార్డు సంజీవయ్య నగర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ 5వ వార్డు అధ్యక్షుడు పెద్దాల నరసింహా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్దాల నరసింహా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ చీరలు, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రైతుల కోసం రైతు భరోసా, రుణమాఫీ, పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, కొత్త రేషన్ కార్డులు, మహిళా సంఘాల బలోపేతం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు తీసుకువస్తూ, నవ కంటోన్మెంట్ నిర్మాణం కోసం కృషి చేస్తున్నారని పెద్దాల నరసింహా తెలిపారు. కంటోన్మెంట్‌లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీ సరిత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంకి రవీందర్, సుబ్రహ్మణ్యస్వామి చైర్మన్ నాగేందర్ యాదవ్, సత్యనారాయణ, లక్ష్మణ్ యాదవ్, యాదగిరి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా నైపుణ్యాల్లో రాణించాలి

**ఎస్జీఎఫ్ బాధ్యులు పిడి మల్లేష్, భాస్కర్**

**ఈనెల 9 నుంచి ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడలు**

**క్రీడా నైపుణ్యాలకు వేదిక కానున్న ఎస్జీఎఫ్ క్రీడలు**



**యాచారం, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** పాఠశాల విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి ఎస్జీఎఫ్ క్రీడలు అద్భుతమైన వేదికగా నిలవనున్నాయి. 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) మండల స్థాయి క్రీడలు ఈనెల 9 నుంచి ప్రారంభం కానున్నాయని మండల కేంద్రంలోని ఎమ్మార్సీ వద్ద ఎస్జీఫ్ బాధ్యులు పీడీ, పిఈటిలు గురువారం తెలిపారు. ఈనెల 9, 10, 11న మూడు రోజులపాటు ఈ క్రీడా పోటీలు జరగనున్నాయని చెప్పారు. అండర్ 14 విభాగంలో బాలురు బాలికలకు, అండర్ 17 విభాగంలో బాలురు బాలికలకు ఈ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. యాచారంలోని సెయింట్ గ్రిగోరియస్ పాఠశాలలో క్రీడలు నిర్వహించనున్నట్లు చెప్పారు. క్రీడల్లో రాణించి క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు.. క్రీడల పట్ల ఆసక్తి మక్కువ కలిగిన మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొనాలని కోరారు.

# కేసీఆర్ రైతుబంధు అయితే.. రేవంత్ రాబందు!

**మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి)** 420 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, 1000 రోజులు గడిచినా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతుబంధు, రైతు బీమా, యూరియా, బోనస్ వంటి అంశాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ కంటతడి పెడుతున్నారని అన్నారు. అలాగే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని రైతులను 22–ఏ సమస్యతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. యాచారంలో ఫార్మాసిటీని రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అనంతరం మాట మార్చి రైతులను మోసం చేసిందని వారు విమర్శించారు.

# డీఎస్సీ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు ఓయూ విద్యార్థుల వినతి



**తలకొండపల్లి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు గురువారం హైదరాబాదులోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్సీ నోటిఫికేషన్‌కు సంబంధించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో నిరుద్యోగులుగా ఉన్న అభ్యర్థులకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. విద్యార్థుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి వారి సమస్యను తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, సాధ్యమైనంత మేరకు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# లక్ష్మీనగర్‌లో సమస్యలపై మాజీ కార్పొరేటర్ పరిశీలన



**అల్వాల్, సెప్టెంబర్ 3 ( ప్రజా జ్యోతి )** అల్వాల్ లోతుకుంటలోని లక్ష్మీనగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో సీవరేజ్ రీ–మోడలింగ్ పనుల కోసం లైన్లు ఏర్పాటు చేయడంతో అంతర్గత రహదారులు దెబ్బతిని, ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని కాలనీవాసులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శాంతి శ్రీనివాసరెడ్డి కాలనీవాసులతో మాట్లాడి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సీవరేజ్ పనుల కారణంగా దెబ్బతిన్న అంతర్గత రహదారుల సమస్యను పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో అంతర్గత రహదారుల అభివృద్ధితో పాటు విద్యుత్ దీపాల ఏర్పాటుకు కూడా తాను ముందుండి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మోహన్‌రెడ్డి, ఏసుదాసు, వేణుగోపాల్, స్థానిక నాయకులు నేమూరి శ్రీధర్‌గౌడ్, యాదగిరిగౌడ్, సాజిద్, అంజయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకకలు రాధ కృష్ణ వేశాధారణ లో చిన్నారులు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి ):** సూరారం కాలనీ (బ్రాంచ్ 1) మరియు బహదూర్ పల్లి (బ్రాంచ్ 2)కృషి హై స్కూల్ లో కరస్పాండెంట్ పి. శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మరియు గండిమైసమ్మ కృషి బ్రాంచి 3 ప్రిన్సిపల్ నదియా ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారులు చిన్ని కృష్ణులు ముద్దులొలికే గోపికమ్మల వేషధారణలో ఆకట్టుకున్నారు. పాఠశాలలో చిన్ని కృష్ణులు ఉట్టి కొడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ పిల్లల కళ నైపుణ్యాలను అభినందిస్తూ రానున్న రోజుల్లో విద్యార్థులు పై చదువులు చదువుకోని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలి:

**చైర్మన్ ఎస్ విక్రమ్ కుమార్, కన్వీనర్ ఎం బి కృష్ణ యాదవ్**




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ మిత్రులందరికీ నమస్కారాలు; రాబోయే సెప్టెంబర్ 10, 2026 నాడు తలపెట్టిన చారిత్రాత్మక చలో హైదరాబాద్" కార్యక్రమానికి అన్ని కేడర్ల ఉద్యోగులను సమాయత్తం చేసే ఉద్దేశంతో, నేడు తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ ఎస్. విక్రమ్ కుమార్, కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్, హైదరాబాద్ సిటీ చైర్మన్ కె. శ్రీకాంత్, కన్వీనర్ జి. వెంకట్ లతో పాటు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ అధ్యక్షుడు లక్ష్మణ్, టీఎన్‌జీఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్, హైదరాబాద్ సిటీ కార్యదర్శి హరి కృష్ణ పంతులు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.ఆర్. రాజ్ కుమార్, ఖాలేద్ అహ్మద్, బి. శంకర్, వైదిక్ శ్రేష్ఠ, శ్రీధర్, నాగిరెడ్డి, గెజిటెడ్ అధికారుల ప్రతినిధులు డాక్టర్ కె. విద్యా సాగర్, బుష్రా సుల్తానా, వివిధ జిల్లా యూనిట్ల ప్రతినిధులు రాజు, సత్యనారాయణ, మహేందర్, శివ తదితర ప్రముఖ నాయకులు పలు ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా పబ్లిక్ గార్డెన్స్ లోని ఉద్యానవన మరియు హార్టికల్చర్ శాఖ, రెడ్ హిల్స్‌లోని ఇరిగేషన్ సర్కిల్, జిల్లా ట్రెజరీ కార్యాలయం, పింఛన్ చెల్లింపుల సంయుక్త సంచాలకుల కార్యాలయం, దివ్యాంగుల సంక్షేమ శాఖ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ , ఇర్రం మంజిల్ లోని ఇంజనీర్–ఇన్–చీఫ్ కార్యాలయం, ఖైరతాబాద్ తహశీల్దార్ కార్యాలయం మరియు సర్కిల్ 5, సర్కిల్ 7 పరిధిలోని సహాయ పౌర సరఫరాల శాఖ, కార్యాలయాల్లోని ఉద్యోగులను కలిసి మాట్లాడారు. పెండింగ్ డిమాండ్ల సాధనకై సెప్టెంబర్ 10న జరగబోయే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఉద్యోగులందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

# ఓటరు నమోదు ప్రత్యేక మెగా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి




**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి)** ఓటరు నమోదు, ఓటరు తొలగింపు, చిరునామా మార్పు కోసం ఈ నెల 5వ తేదీ శనివారం, 6వ తేదీ ఆదివారం రెండు రోజులపాటు తుర్కయంజాల్, రాగన్నగూడ, కమ్మగూడ, ఇంజాపూర్, తొర్రూర్, బ్రాహ్మణపల్లి, కోహెడ, మునగనూర్ గ్రామం వార్డు కార్యాలయాల్లో నిర్వహించడం జరుగుతుందని, ప్రత్యేక ఓటరు సవరణ( సర్) కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకొని ఇప్పటివరకు విచారణకు హాజరుకాని ఓటర్లు సంబంధిత గుర్తింపు పత్రాలు తీసుకొని విచారణకు హాజరు కావాలని ఆదిభట్ల సర్కిల్ 15 ఏఈఆర్ఓ శ్రీనివాస్, ఆదిభట్ల, కొంగరకలాన్, రాందాస్ పల్లి, మంగళపల్లి, పటేల్ గూడా, బొంగులూరు ఏఈఆర్ఓ రమేష్ ఆయా గ్రామాల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# తహసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించిన బిఆర్ఎస్ శ్రేణులు

**ఏ నిషేధిత భూముల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి**

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్, సెప్టెంబర్3, ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజల సమస్యలను పరిష్కరించడం లో పూర్తిగా విఫలమైందని, ముఖ్యంగా 22–ఎ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఉప్పల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై 22–ఎ భూముల సమస్యపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి తమ భూములపై హక్కులు ఉన్నప్పటికీ 22–ఏ నిషేధిత జాబితా కారణంగా రిజిస్ట్రేషన్లు, లావాదేవీలు జరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 22–ఏ నిషేధిత భూముల సమస్యను రాజకీయ కోణంలో కాకుండా ప్రజల సమస్యగా చూడాలని, అర్హులైన భూ యజమానులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ప్రజలు, రైతులు, భూ బాధితుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. తహసీల్ధార్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల పాలన.. అభివృద్ధిలో తెలంగాణకు కొత్త ఊపు

**ప్రజా సంక్షేమమే లక్ష్యం.. తెలంగాణ ప్రగతికి కొత్త దిశ**

**1000 రోజుల ప్రజాపాలన తెలంగాణ ప్రగతికి కొత్త దిశ**

**సంక్షేమం నుంచి మౌలిక వసతుల వరకు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పరుగులు**

**షాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడుపల్లి పెంటా రెడ్డి**

**షాబాద్ సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి)** షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడుపల్లి పెంటారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల ప్రజాపాలన తెలంగాణలో సంక్షేమం, సామాజిక న్యాయం, మౌలిక వసతులు మరియు అభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేసిందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రధాన కార్యక్రమాలు: రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్య సహాయం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

రైతు రుణమాఫీ, రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థిక అండ
కులగణన ద్వారా సామాజిక న్యాయానికి బలమైన అడుగు
రూ.500కే ఎల్పీజీ సిలిండర్
ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు
కొత్త రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి చర్యలు
నూావీ విధానంలో రహదారుల నిర్మాణం, అభివృద్ధి
రేడియల్ రోడ్ల నిర్మాణం ద్వారా హైదరాబాద్ చుట్టుపక్కల కనెక్టివిటీ మెరుగుదల
రీజినల్ రింగ్ రోడ్ (===) కోసం భూసేకరణ/ల్యాండ్ పూలింగ్ ప్రక్రియకు చర్యలు మెట్రో రైలు విస్తరణ పనులకు వేగం



గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంపై మిగిల్చిన భారీ ఆర్థిక భారాన్ని అధిగమిస్తూ ఇన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. అదే సమయంలో ధరణి, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లు తదితర అంశాల్లో బీఆర్ఎస్ పాలనపై వచ్చిన అవినీతి, అవకతవకల ఆరోపణలకు ఆ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ పాలనలోని వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. "ప్రచారాలు కాదు.. ప్రజల జీవితాల్లో కనిపిస్తున్న మార్పే ప్రజాపాలనకు అసలైన నిదర్శనం." రైతులు, మహిళలు, పేదలు, యువతతో పాటు తెలంగాణ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని గుడుపల్లి పెంటారెడ్డి అన్నారు.

# అధిక ఉష్ణోగ్రతలు- తేలికపాటి వర్షాల నేపథ్యంలో

**ఉద్యాన రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**పంటలపై తెగుళ్లు, పురుగుల ఉధృతి పెరిగే అవకాశం**

**జిల్లా ఉద్యాన అధికారి ఎం.ఏ. సత్తార్**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్3(ప్రజా జ్యోతి):** అధిక ఉష్ణోగ్రతలు, తేలికపాటి వర్షాల నేపథ్యంలో ఉద్యాన పంటల రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.ఏ. సత్తార్ సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను నిరంతరం పరిశీలిస్తూ, సిఫారసు చేసిన పంట సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో మేఘావృత వాతావరణం కొనసాగనుందని, సెప్టెంబర్ 5న వర్షపాతం లేకపోయినా, సెప్టెంబర్ 6 నుంచి 9 వరకు అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమయంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 28--30 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రతలు 21--25 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. కూరగాయ పంటలపై ప్రత్యేక శ్రద్ధ: అధిక ఉష్ణోగ్రతల కారణంగా కూరగాయ పంటల్లో పూత రాలిపోయే అవకాశం ఉన్నందున పూత దశలో అధిక మోతాదులో నత్రజని ఎరువులు వేయవద్దని సూచించారు. పూత దశలో నీటిలో కరిగే 13:0:45 ఎరువును లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున పిచికారీ చేయాలని, అవసరమైతే 15 రోజుల తర్వాత మరోసారి పిచికారీ చేయవచ్చని తెలిపారు. తీగజాతి కూరగాయల్లో పండు ఈగ ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున సోకిన, రాలిపోయిన కాయలను సేకరించి నాశనం చేయాలన్నారు. పండు ఈగ నియంత్రణకు ఎకరాకు నాలుగు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు. తెల్లదోమ, పేనుబంక, తామర పురుగులు, పచ్చదోమల ఉధృతిపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, పర్యవేక్షణ కోసం ఎకరాకు 20 పసుపు, 20 నీలం రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పురుగుల ఉధృతి అధికంగా ఉన్నప్పుడు సిఫారసు చేసిన పురుగు మందులను మాత్రమే వినియోగించాలన్నారు. టమాటా, మిరప పంటల్లో కాయతొలిచే పురుగును గుర్తించి, సోకిన కాయలను సేకరించి నాశనం చేయాలని తెలిపారు. వర్ష సూచన ఉన్న సమయంలో వర్షానికి ముందు పురుగు మందులు, శిలీంద్రనాశక మందులు పిచికారీ చేయరాదని స్పష్టం చేశారు.

**నర్సరీలు, పండ్ల తోటలపై శ్రద్ధ:**
పొడి వాతావరణంలో నర్సరీ మొక్కలకు తేలికపాటి నీటిని తరచుగా అందిస్తూ నేలలో తేమను కాపాడుకోవాలని సూచించారు. వరి గడ్డి, ఇతర సేంద్రియ పదార్థాలతో మల్చింగ్ చేయడంతో పాటు, అధిక ఉష్ణోగ్రతల సమయంలో 50 శాతం షేడ్‌నెట్ ఏర్పాటు చేసి మొక్కలను వేడి ఒత్తిడి నుంచి కాపాడాలన్నారు. పండ్ల తోటల్లో ఆకుముడత పురుగు, కాండం తొలిచే పురుగు, టీ దోమ, గజ్జితెగులు వంటి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమ్మ, బత్తాయి తోటల్లో లీఫ్ మైనర్ నివారణకు సిఫారసు చేసిన మందులను వినియోగించాలన్నారు.

**పసుపు, అల్లం, ఆయిల్‌పామ్‌లో ముందస్తు జాగ్రత్తలు**
పసుపు, అల్లం పంటల్లో ఆకుమచ్చ, తాటాకు మచ్చ తెగుళ్ల లక్షణాలు కనిపించిన వెంటనే సిఫారసు చేసిన శిలీంద్రనాశక మందులను పిచికారీ చేయాలని తెలిపారు. మందు ఆకులపై బాగా నిలిచేందుకు స్టిక్కర్ లేదా సబ్బు ద్రావణాన్ని కలపవచ్చన్నారు. ఆయిల్‌పామ్‌లో గానోడెర్మా తెగులు సోకిన మొక్కలను గుర్తించి సిఫారసు చేసిన పద్ధతుల్లో నేలను



తడపడం, కాండానికి చికిత్స అందించడం, కణితులను తొలగించి పేస్టు పూయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి: పూలు, ఇతర ఉద్యాన పంటల్లో అధిక తేమ కారణంగా వేరు కుళ్లు, ఆకుమచ్చ తెగుళ్లు వ్యాపించే అవకాశం ఉన్నందున పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఎం.ఏ. సత్తార్ సూచించారు. ఈదురుగాలులకు మొక్కలు పడిపోకుండా మట్టిని ఎగదోయాలని, అవసరమైన చోట సిఫారసు చేసిన రాగి ఆధారిత మందు ద్రావణాన్ని మొక్కల పాదు భాగంలో వేయాలని తెలిపారు. రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ పంటలను క్రమం తప్పకుండా పరిశీలించాలని, సమస్యలను గుర్తించిన వెంటనే ఉద్యానశాఖ అధికారుల సూచనలు తీసుకుని సిఫారసు చేసిన పంట సంరక్షణ చర్యలు మాత్రమే చేపట్టాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.ఏ. సత్తార్ కోరారు.

# హామీల అమలులో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

**యాలాల్ సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని యాలాల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి విమర్శించారు. గురువారం యాలాల మండల పరిధిలోని జక్కపల్లిలో కాంగ్రెస్ బాకీ కార్డుల కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండ కట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు మహిళలకు నెలకు 2500, విద్యార్థినకు స్కూటీ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆడపడుచులకు తులం బంగారం, రైతు భరోసా రైతు బీమా వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిఎక్కడ కూడా అమ లుచేయలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు కలుస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇప్పటికే ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని అన్నారు. గ్రామాలకు వచ్చే



కాంగ్రెస్ నాయకులపై ఇచ్చిన హామీలపై నిలదీయాలని ఆయన సూచించారు. మండల కాంగ్రెస్ నాయకుడి తల్లికి పింఛన్ దిక్కులేదు ఈ యాలాల మండలం జక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తల్లి 60 సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు ఆమెకు పింఛన్ లేదని టిఆర్ఎస్ నాయకులు చేశారు. టిఆర్ఎస్ నాయకులు గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ బాకీ కార్డు కార్యక్రమానికి మహిపాల్



తల్లి వచ్చి తనకు పింఛన్ రావడం లేదని పేర్కొన్నట్లు రవీందర్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ నాయకుడి తల్లికి పింఛన్ ఇవ్వలేని ఈ ప్రభుత్వం మిగతా వారికి ఏ విధంగా పింఛనిస్తుందని బిఆర్ఎస్ నాయకులు ఏ దేవ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సిద్ధిరాల శ్రీనివాస్, మాజీ సర్పంచులు రాగపురం వెంకటయ్య గోరెపల్లి రవి గౌడ్ చెన్నారం అరవింద్ రెడ్డి, మెట్లీ ఆశన్న కృష్ణకుమార్, కృష్ణ శ్రీనివాస్ రెడ్డి, గణేష్ మొగులప్ప, మంత్రి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

# పల్లెల్లో శ్రీమంతాల పండుగ

**పుట్టింటి ఆత్మీయత అనురాగాలను పంచుతున్న -కేవి ఫౌండేషన్ చైర్మన్ కే విజయలక్ష్మి**

**తాండూరు సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండల పరిధిలోని చెంగోల్, చింతామణిపట్నం గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్ ల సమక్షంలో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మెన్ కంజర్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పుట్టింటి ఆడపడుచులకు అమ్మ అనురాగాలు పంచే విధంగా శ్రీమంతాలు చేసి ఆత్మీయ అనురాగాలను చాటుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎంతోమంది పేద కుటుంబాలకు చెందిన మహిళలు గర్భం దాల్చిన సమయంలో ఆ కుటుంబంలో ఉన్న సంతోషాలు అంతా ఇంత కాదు. ఆ సమయంలోనే ఓ అక్కగా, తల్లిగా కంచర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ నిర్వాహకురాలు కంచర్ల విజయలక్ష్మి ముందుకు వచ్చి సాంప్రదాయంతో అనేకమంది మహిళల మధ్య శ్రీమంతం కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని



స్థానికులు చెప్పారు. గ్రామాల్లో చేపట్టిన శ్రీమంతాల కార్యక్రమానికి ఎంతో ఆదరణ లభిస్తుంది. అదే స్థాయిలో బాలింతలకు కావాల్సిన బేబీ కిట్స్ అందజేస్తు వారి యోగక్షమలను అడిగి తెలుసుకుంటూ ముందుకు వెళ్తున్నామని కంచర్ల విజయలక్ష్మి చెప్తున్నారు. పల్లె ప్రజల మధ్య ఉంటూ గర్భిణీ స్త్రీలు ఉన్న ఇంటికి బంధువుగా వెళ్లి శ్రీమంతాల



కార్యక్రమాలు చేపట్టడంతో ఓ పండగ వాతావరణాన్ని నెలకొల్పాలన్నదే తన ముందున్న లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు సంగెం పాండు, అల్లాపూర్ బీమని రమేష్, అన్వర్,ఎల్లేష్ చెంగోల్ వెంకటేష్, గౌడి రవికుమార్, చెంగోల్ సాయి కుమార్, ఆయా గ్రామాల ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు పాల్గొనారు

# రాంపూర్ లో ఘనంగా కాంగ్రెస్ 1000 రోజుల విజయోత్సవాలు





**తలకొండపల్లి,సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ మల్లు రవి ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని గ్రామంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ ముక్తాల అనంత నరసింహ గౌడ్ మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఇచ్చిన హామీలను విస్మరించి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు.దళితబంధు,డబుల్ బెడ్ రూం ఇళ్లు,నిరుద్యోగ భృతి వంటి హామీలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల్లోనే 2 లక్షల రుణమాఫీ,ఉచిత బస్సు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత కరెంటు,నిరుపేదలకు రేషన్ కార్డుల అంటే సంక్షేమ పథకాలు అమలు చేసి పేదలకు అండగా నిలిచిందన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని,ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.ప్రచార రథం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదు కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ మిద్దెల శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ తిక్కల వెంకటయ్య,వార్డు సభ్యులు తిక్కల జంగయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ,శ్రావణ్ కుమార్ రెడ్డి,చిన్న హరి మోహన్ రెడ్డి,కాకి లక్ష్మయ్య,సుదర్శన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,కృష్ణారెడ్డి,సంపంగి వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగం శ్రీదేవిని పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్

**వర్షిత్‌రెడ్డి కుటుంబానికి బీజేపీ అండగా ఉంటుంది**

**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 3. ప్రజా జ్యోతి:** సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి తల్లి నాగం శ్రీదేవిని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పరామర్శించారు.వైద్యులను అడిగి ఆమె



ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఆయన, మెరుగైన వైద్యం అందించాలని కోరారు.శ్రీదేవి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నల్గొండలో డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి నివాసంపై జరిగిన దాడిని ఈటల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒకరి ఇంటిపై దాడి చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దాడికి పాల్పడిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దాడి జరిగిన సమయంలో శ్రీదేవి ఇంట్లోనే ఉన్నారని, ఘటనతో తీవ్ర ఆందోళనకు గురై ఆమెకు గుండెపోటు వచ్చిందని వర్షిత్‌రెడ్డి, ఈటల రాజేందర్‌కు వివరించారు.ఈ సందర్భంగా వర్షిత్‌రెడ్డి కుటుంబానికి బీజేపీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల విజయోత్సవ ర్యాలీ

**ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాంగ్రెస్ నాయకులు**

**హామీల అమలును చూసి బీఆర్ఎస్ నేతలు బురద జల్లుతున్నారు**

**మున్సిపల్ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి**



**మొయినాబాద్ :సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మొయినాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి హిమాయత్‌నగర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీకి మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొలిగిద్ద సత్యనారాయణ, మున్సిపల్ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ స్పోక్స్‌పర్సన్ గౌరి సతీష్, బొలిగిద్ద సత్యనారాయణ, తమ్మలి మణయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు చేరువవుతుండటాన్ని ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన, సన్న వడ్లకు బోనస్, రీజినల్ రింగ్ రోడ్, ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్, ఫ్యూచర్ సిటీ, ఉద్యోగాల కల్పన, మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, బస్సులు, పెట్రోల్ బంకుల వంటి కార్యక్రమాలను కూడా ప్రస్తావించారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేక బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితి లేదని పేర్కొంటూ, ఇకనైనా కేసీఆర్ ప్రతిపక్ష హోదాను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ సెల్‌ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, మండల కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,



## సెప్టెంబర్ 4 న మాంసం ఉ బీఫ్ దుకాణాల మూసివేత జీహెచ్ఎంసీ ఆదేశాలు

హైదరాబాద్, శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని 04 సెప్టెంబర్ 2026న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని అన్ని గొర్రెలు, మేకలు మరియు పశువుల కబేళాలతో పాటు రిటైల్ మాంసం ఉ బీఫ్ దుకాణాలను మూసివేయాలని జీహెచ్ఎంసీ ఆదేశాలు జారీ చేసింది.జీహెచ్ఎంసీ చట్టం, 1955లోని సెక్షన్ 533(బి) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం, శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదిన ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని గొర్రెలు, మేకలు మరియు పశువుల కబేళాలు, మాంసం ఉ బీఫ్ దుకాణాల మూసివేతను సమర్థవంతంగా అమలు చేయడంలో మున్సిపల్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్లను కోరారు.

## చంచల్గూడ - సంతోష్ నగర్ స్టీల్ ఫ్లైఓవర్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం నాడు చంచల్ గూడ ? సంతోష్ నగర్ స్టీల్ ఫ్లై ఓవర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. రూ.620 కోట్లతో 3.2 కిలోమీటర్ల పొడవు,16.6 మీటర్ల వెడల్పుతో నాలుగు లేన్లుగా ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగింది. ముఖ్యమంత్రి ఓపెన్ టాప్ వాహనంలో ప్రయాణించి ఫ్లైఓవర్ ను పరిశీలించారు.

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన.. 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్

హైదరాబాద్/అమరావతి:తెలుగు రాష్ట్రాల్లో రాగల కొద్దిరోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈశాన్య మధ్యప్రదేశ్ పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం, దానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనంతో పాటు బంగాళాఖాతం వరకు విస్తరించిన రుతుపవన ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.తెలంగాణలో ఎల్లో అలర్ట్తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముండటంతో 13 జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. రాజధాని హైదరాబాద్తో పాటు జగిత్యాల, కామారెడ్డి తదితర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడొచ్చని పేర్కొంది.ఏపీలో మూడు రోజుల పాటు వానలుఆంధ్రప్రదేశ్లోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సెప్టెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు నమోదయ్యే సూచనలున్నాయని స్పష్టం చేసింది.అధికారుల హెచ్చరికలు × వర్షాల నేపథ్యంలో బంగాళాఖాతం అల్లకల్లోలంగా మారే ప్రమాదం ఉన్నందున సెప్టెంబర్ 3, 4 తేదీల్లో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. × ఉరుములు కురిసే సమయంలో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్లు, విద్యుత్ స్తంభాలు, భారీ హోర్డింగ్ల కింద నిలబడవద్దని సూచించారు.

## ఇంకుడు గుంతలను పరిశీలించిన కేంద్ర బృందం.

కమాన్ పూర్ .కమాన్పూర్ మండలం పేరపల్లి గ్రామంలో చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణాలను కేంద్ర బృందం ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు, నిర్వహణ తీరుపై బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ విధిగా ఇంకుడు గుంతలు నిర్మించుకొని భూగర్భ జలాల పెంపునకు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంగోని సదయ్య, పంచాయతీ కార్యదర్శి సాయిశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ పోల్గసరి రవి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సరైన డాక్యుమెంట్లు అప్పగించాలి. తహసిల్దార్ వాసంతి.

కమాన్ పూర్ ఓటరు జాబితాలో సవరణలో భాగంగా నోటీసులు అందిన వారు సరైన డాక్యుమెంట్లు అందజేయాలి అని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్కాల వాసంతి పేర్కొన్నారు. గురువారం కమాన్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రంగుల సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ఓటర్ సవరణ జాబితాలో భాగంగా నోటీసు అందిన వారు తమ తమ డాక్యుమెంట్లను అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్ దార్ వాసంతి మాట్లాడుతూ నోటీసును పూర్తిగా పరిశీలించి అందులో అవసరమైన డాక్యుమెంట్లు తీసుకొని అట్టి ఓటర్ లిస్టులో సవరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి ఓటును సురక్షితంగా ఉంచడమే తమ ధ్యేయమని అందుకొరకే గ్రామ గ్రామాన గ్రామసభలు నిర్వహించి ప్రతి ఒక్కరి ఓటును క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎవరు కూడా నోటీసులు వచ్చిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారి ఓటును తప్పనిసరిగా అదే గ్రామంలో ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రవంతి, జీపీఓ జ్యోతి, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రుయా ఆసుపత్రిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పారామెడికల్ విద్యార్థుల భారీ ర్యాలీ

విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

పారామెడికల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

తిరుపతి: పారామెడికల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రుయా ఆసుపత్రిలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పి. పవిత్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగేళ్లలో పూర్తికావాల్సిన పారామెడికల్ కోర్సు అకాడమిక్ ఇయర్ ఆలస్యం కారణంగా 2021లో చేరిన విద్యార్థులకు 2026 వచ్చినా పూర్తికాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు మరో సంవత్సరం ఇంటర్న్షిప్ చేయాలని యాజమాన్యం చెప్పడం విద్యార్థులపై అదనపు భారమని అన్నారు.ఇదే సమయంలో కాలేజీ యాజమాన్యం మరో సంవత్సరం పాటు ఇంటర్న్షిప్ చేయాలని విద్యార్థులను ఆదేశించడం సరికాదని, విద్యార్థులు ఒక సంవత్సరం ఇంటర్న్షిప్ చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆ కాలంలో వారు అందించే సేవలకు తగిన వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.12 గంటలు సేవలు.. కనీసం రూ.15,000 స్టైఫండ్ ఎందుకు ఇవ్వరు అంటూ పారా మెడికల్ స్టూడెంట్స్ ప్రశ్నించారు.రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి విద్యార్థులు వచ్చి ఎస్వీ మెడికల్ కాలేజీలో పారామెడికల్ విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో చాలామంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, విద్యార్థులకు కనీసం ప్రభుత్వ హాస్టల్ సౌకర్యం కూడా అందుబాటులో లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని తెలియజేశారు.ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దాదాపు 12 గంటల పాటు విద్యార్థులు ఆసుపత్రిలోని ల్యాబ్స్, ఎమర్జెన్సీ వార్డులు, ఇతర విభాగాల్లో రోగులకు సేవలు అందిస్తున్నారు. వైద్య వ్యవస్థలో కీలకమైన సేవలు అందిస్తున్న ఈ విద్యార్థులను కేవలం శిక్షణార్థులుగా చూసి వారి శ్రమకు ఎటువంటి పారితోషికం ఇవ్వకపోవడం దోపిడీతో సమానమని ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పి. పవిత్ర అన్నారు."విద్యార్థులు ఒక సంవత్సరం ఇంటర్న్షిప్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ 12 గంటల పాటు ఆసుపత్రిలో సేవలు అందిస్తున్న విద్యార్థులకు కనీసం నెలకు రూ.15,000 స్టైఫండ్ ఇవ్వాలి. ప్రభుత్వ హాస్టల్ సౌకర్యం కల్పించాలి. అకాడమిక్ ఇయర్ ఆలస్యంతో ఇప్పటికే సంవత్సరాల సమయం కోల్పోయిన విద్యార్థులపై మరో సంవత్సరం భారాన్ని మోపకుండా ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి రవీంద్ర నగర కమిటీ సభ్యులు భాస్కర్ మారుతి తదితరులు పాల్గొన్నారు

## ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ వరం ఇందిరమ్మ ఇల్లు

యాలాల్ సెప్టెంబర్ మూడు ప్రజాజ్యోతి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏ నిరుపేద ఇల్లు లేకుండా ఉండకూడదు అన్న దూద సంకల్పంతో నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తూ నిరుపేదల ఇండ్లలో వెలుగులు విరజింపుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి, సర్పంచ్ శివయ్యలు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు నూతన గృహాలను నిర్మించుకుని గృహప్రవేశాలు చేసుకుంటున్నారు. గురువారం మండల కేంద్రంలోని గంగా వెంకటేశం నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో వారు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన లబ్ధిదారులు సంతోషంగా నూతన గృహప్రవేశాలు చేస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. పలు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు (ఎంపీడీవోలు, సర్పంచ్లు) ఈ గృహప్రవేశ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. లబ్ధిదారులు తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవడానికి అధికారిక వెబ్సైట్ ఇందిరమ్మ ఇళ్లు పోర్టల్ను సందర్శించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ నెంబర్ గడ్డం బస్వారాజ్ గౌడ్, 6వ వార్డ్ నెంబర్ శేఖర్, 12వ వార్డ్ నెంబర్ ఉమేష్,గౌరవ అధ్యక్షులు రాపోల్ నాగయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు గొల్ల చంద్రు,కార్యదర్శి హైమద్, దుద్యాల విజయ్,బుర్ర్గపూరి పాపయ్య,దూస శేఖర్,బుర్రపూరి నర్సిములు,గడ్డం రాములు గౌడ్, హన్మంతు, యాదప్ప,గోరెపల్లి రాము తదితరులు పాల్గొన్నారు

## కదులుతున్న రైల్లో నుంచి పడి ఓ వ్యక్తి మృతి



తాండూరు, సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా వికారాబాద్ రైల్వే స్టేషన్ నుంచి తాండూరు రైల్వే స్టేషన్ వైపు వస్తున్న క్రమంలో రైల్లోంచి ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు ఒక్క ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వయస్సు అందాజా 20 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి కదులుతున్న రైలు బండిలో నుంచి ప్రమాదవశాత్తు పెద్దేముల్ మండలం రుక్మాపూర్, తాండూర్ రైల్వే స్టేషన్ల మధ్యన కి. మీ నంబర్ 80/18-29 వద్ద క్రింద పడి చనిపోయినట్లు గుర్తించామని చెప్పారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తిని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించినైనదని చెప్పారు. ఇట్టి కేసు దర్యాప్తులో ఉన్నది కావున ఆచూకి తెలిసిన వారు సెల్ నంబర్ 8712513854, రైల్వే పోలీస్ లకు తగిన సమాచారంతో సంప్రదించాలని కోరారు.

## కన్మన్కాల్వలో గ్రామసభ, ఎస్ఐఆర్ ఫేజ్--2 కార్యక్రమం

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 03 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు కన్మన్కాల్వ గ్రామంలో గ్రామసభతో పాటు ఎస్ఐఆర్ ఫేజ్--2 కార్యక్రమాన్ని నిర్వహించారు.చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో అధికారులకు అవసరమైన సహకారం అందిస్తూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలని గ్రామస్తులకు తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని,అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమంలో చౌడాపూర్ మండల ఎంపీడీవో సోమలింగం,గ్రామపంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్ కృష్ణవేణి రాజు,ఉప సర్పంచ్ శివకుమార్,ఆంజనేయులు, మల్లేష్,కొండయ్యతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఎల్.ఐ .సి ప్రతిభ పోటీల్లో విజేతలు..

జమ్మికుంట, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సంస్థను స్థాపించి 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలోనూ, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా ఎల్ఐసి వారోత్సవాల్లో భాగంగా జమ్మికుంట పట్టణములోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీ పరీక్షలు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల (బాలికల )లో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ గణేష్ ఆధ్వర్యంలో, డెవలప్మెంట్ ఆఫీసర్ ఏల్పుల రాజేందర్ క్విజ్ మాస్టర్ గా వ్యవహరించారు. 5 రౌండ్ల లో సాగిన ఈ పోటీలలో జమ్మికుంట సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు వి.జస్వంత్, సిహెచ్.సాయి చరణ్, ప్రథమస్థానం. కాకతీయ హైస్కూల్ విద్యార్థులు వై.శ్రీకంఠసాయి, ఆర్ కౌస్తుబ్, ద్వితీయ స్థానం. విద్యోదయ విద్యార్థులు డి.అభిరూప్ లెనిన్,ఎ.రిత్విక్ లు తృతీయ స్థానం పొందారు. విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి సతీష్ కుమార్ అభినందనలు తెలియజేయగా ఈ కార్యక్రమానికి మిత్రి అవినాష్, సమన్వయకర్తగా వ్యవహరించారు.

## 3.0 బీఆర్ఎస్.. 3.0 ఆనంద్.. మామూలుగా ఉండదు

రైతుల సమస్యలపై పోరాటం ఉధృతం చేస్తాం

డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ (ప్రతినిధి, సెప్టెంబర్ 3( ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇచ్చిన హామీలతో మోసం చేసిందని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనకు నిరసనగా చేపట్టిన బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమంలో భాగంగా కోట్పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన శ్రీశైలెరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. గతంలో రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. "కేసీఆర్ హయాంలో ఎకరాకు రూ.10 వేల రైతుబంధు అందించాం. తాను అధికారంలోకి వస్తే ఎకరాకు రూ.15 వేలు ఇస్తానని చెప్పి కాంగ్రెస్ రైతులను మోసం చేసింది" అని అన్నారు. రుణమాఫీ పూర్తయిందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ గ్రామాల్లో ఇంకా రుణమాఫీ కాని రైతులు ఎంతోమంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు. రైతు బీమా కింద అందే రూ.5 లక్షల విషయంలో కూడా రైతులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది. రైతు పక్షాన నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే' అని మెతుకు ఆనంద్ స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు, రైతులు ఐక్యంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## చౌడాపూర్ మండలంలో జోరు అందుకుంటున్న నూతన ఎమ్మార్పీఎస్ కమిటీలు

పుర్సంపల్లి, మల్కాపూర్లో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు ఏకగ్రీవ ఎన్నిక

చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి నాగ ని వెంకట్ రాములు

చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు మూలపల్లి మొగులయ్య





చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 03 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలంలోని పుర్సంపల్లి,మల్కాపూర్ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చౌడాపూర్ మండల ఇన్చార్జి నాగని వెంకట్ రాములు మాదిగ చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్లపల్లి మొగులయ్య, చౌడాపూర్ మండలం అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్ వారి ఆధ్వర్యంలో ఈ కమిటీల ఎన్నికలు నిర్వహించారు.పుర్సంపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా కొత్త చెన్నయ్య,ఉపాధ్యక్షులుగా రాయికంటి మురళి,కొత్త పెంటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా మల్కాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులుగా మద్దూరు గోవర్ధన్ మాదిగ,అధికార ప్రతినిధిగా కోస్గి బాలరాజ్ మాదిగ,ఉపాధ్యక్షులుగా దామోదర్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా చంద్రమౌళి,కోశాధికారిగా సంపత్ కుమార్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులు,సలహాదారులుగా చెన్నయ్య,మైసయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్కాపురం తిరుపతయ్య మాదిగ,అంబేద్కర్ యువజన సంఘాల మండల ఉపాధ్యక్షులు బన్నీతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు,గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ ఆశయాల సాధనకు కృషి చేస్తూ,సమాజ అభివృద్ధి కోసం ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.నూతన కమిటీ సభ్యులకు నాయకులు అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.

## రైతు బాంధవుడు కేసీఆర్.. రైతు ద్రోహి రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి ధ్వజం

గోదావరిఖని:బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల్లో హామీలు అమలు చేయలేదని నిరసిస్తూ చేపట్టిన "కార్యక్రమంలో భాగంగా రెండో రోజు పాలకుర్తి మండలం బసంత్నగర్ జీఎం గార్డెన్లో "వ్యవసాయ విధ్వంసం?22ప" అంశంపై రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. "రైతు బాంధవుడు కేసీఆర్.. రైతు ద్రోహి రేవంత్ రెడ్డి" అని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్తో పాటు సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు అండగా నిలిచారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, రైతుబీమాపై నిర్లక్ష్యం వహించిందని, యూరియా?డీఏపీ కోసం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు.